


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 179 | గురువారం 12 - 3 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00


GUNTUR VOL-03 ISSUE - 179 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 12 THURSDAY MARCH 2026 PAGES : 8 Rs :2-00

## లెక్క మారుతోంది, ఇక నుంచి - టార్గెట్ ఫిక్స్ చేసిన చంద్రబాబు..!




అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన చేసారు. ఏపీలో కొత్త పరిశ్రమలు.. పెట్టుబడుల పైన వివరాలు వెల్లడించారు. పెట్టుబడులను గ్రౌండింగ్ చేసే బాధ్యత అధికారులదేనని తేల్చి చెప్పారు. మార్చి 23 న ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్స్ కు శంకుస్థాపన జరగనుందని చెప్పారు. అదే విధంగా జూన్, జులై లో భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభిస్తున్నట్లు వివరించారు. గూగుల్ కు త్వరలో శంకుస్థాపన చేస్తామని.. నెల్లూరు లో దీూజా, కడప లో స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభించే విషయంపైనా చంద్రబాబు క్లారిటీ ఇచ్చారు.ఏపీలో వరుస పెట్టుబడుల పైన ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక అంశాలను వెల్లడించారు. కడప స్టీల్ ప్లాంట్ 2028 కి పూర్తి చేయాలన్నది లక్ష్యంగా ప్రకటించారు. కొప్పర్తి , ఓర్వకల్లు, కృష్ణ పట్నం ఇండస్ట్రియల్ కారిడార్, 175 మీూవీజు పార్కుల ఏర్పాటు పూర్తి చేయాలని నిర్దేశించారు. రెండు రోజుల కలెక్టర్ల సదస్సులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్లకు కీలక ఆదేశాలు ఇచ్చారు. కలెక్టర్లు కనీసం 8 రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందేనని స్పష్టం చేసారు. సీని యర్ సెక్రటరీలు 4 రోజుల పాటు క్షేత్రస్థాయికి వెళ్లాలని నిర్దేశించారు. దీనిపై పోర్టల్ తయారు చేసి ఆన్ లైన్ లో పెట్టేలా సీఎస్ బాధ్యత తీసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాల్సింది కలెక్టర్లే... ఈ విషయంలో ఎలాంటి రాజీ లేదని సీఎం తేల్చి చెప్పారు. ఏది వాస్తవమో అధ్యయనం చేసుకుని తగిన నిర్ణయం తీసుకునే బాధ్యత కలెక్టర్లదే అని చంద్రబాబు స్పష్టం చేసారు.సంక్షేమం - డెవలప్‌మెంట్, గుడ్ గవర్నెన్స్ బ్యాలన్సింగ్ చాలా అవసరమని చెప్పారు. అదే విధంగా వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ ఈరోజు రియాలిటీగా మారుతోందని సీఎం అన్నారు. 'పర్వ లేదు' అనే ఉదాసీనత కూడా చేయాల్సిన పనులపై ప్రభావం చూపుతాయని తెలిపారు. గతంలో విజన్ 2020 పెట్టినప్పుడు చాలామంది విమర్శించారని.. ఇప్పుడు అది ఫలితాన్ని ఇవ్వడంతో 2047వైపు అందరూ చూస్తున్నారని సీఎం అన్నారు. ఈసారి 15 పాయింట్లను ఈ ఏడాది లక్ష్యాల కింద ఇస్తున్నట్లు చెప్పారు. 20 నెలల్లో సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశామని అన్నారు. ఏ సంక్షేమ కార్యక్రమం ఎప్పుడు చేస్తామో ముందే చెబుతామని.. దానికి తగ్గ ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఈ నెలలో 13వ 'అన్నదాత సుఖీభవ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు సీఎం. ఖరీఫ్‌కు ఇప్పటి నుంచే ప్రిపరేటరీ వర్క్ చేయాలని సీఎం సూచించారు. విద్యుత్ చార్జీలను 39 పైసలు తగ్గిస్తున్నామని.. తద్వారా వినియోగదారులపై భారం భారీగా తగ్గనుందని వెల్లడించారు. 6 లక్షల సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలనేది టార్గెట్‌గా పెట్టుకున్నామని సీఎం చంద్రబాబు వివరించారు.


## హైదరాబాద్ టు థాయ్‌లాండ్ విమానానికి తృటిలో తప్పిన ప్రమాదం




హైదరాబాద్: హైదరాబాద్ నుంచి థాయ్ లాండ్ వెళ్లిన విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. పుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగే సమయంలో ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం రన్‌వేను బలంగా ఢీకొట్టింది. దీనితో విమానం ముందుభాగం చక్రం దెబ్బతి న్నది. దీంతో రన్‌వేను మూసివేస్తూ విమానాశ్రయం అధికారులు నోటమ్ (నోటీస్ టు ఎయిర్ మిషన్) జారీ చేశారు. బోయింగ్ 737 మ్యాక్స్8 విమానం ఉదయం 133 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 11.40 గంటలకు థాయ్‌లా ండ్‌లో హార్డ్ ల్యాండ్ అయింది. అధికా రులు వెంటనే సహాయక చర్యలను ప్రారం భించారు. ప్రయాణికులను విమానం నుంచి సురక్షితంగా బయటకు తీసుకువ చ్చారు. హార్డ్ ల్యాండింగ్ కారణంగా నోస్ ల్యాండింగ్ గేర్ దెబ్బతినడంతో విమానం రన్‌వేపై కొద్దిదూరం జారిపోయింది.

## బీఆర్ఎస్‌లోనే ఉన్నాం కానీ నాయకత్వానికి దూరంగా ఉన్నాం: కడియం శ్రీహరి

హైదరాబాద్:తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని, కానీ ఆ పార్టీ నాయకత్వానికి దూరంగా ఉన్నామని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించి స్పీకర్ తనకు క్లీన్ చిట్ ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ తీర్పును స్వాగతిస్తున్నానని అన్నారు. తమకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేసిన పిటిషన్ చట్టబద్ధం కాదని ఆయన పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ తనకు ఇప్పటి వరకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని వెల్లడించారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఎప్పుడూ ప్రజల ముందుకు వచ్చి పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడలేదని తెలిపారు. శాసన సభలో మేం ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిం చలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నప్పటికీ, నాయకత్వానికి మాత్రమే దూరంగా ఉన్నట్లు తెలిపారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇతర పార్టీల ఎమ్మెల్యేలను తీసుకున్నారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కంటే ఎక్కువగా



కేసీఆర్ పార్టీ ఫిరాయింపులకు పాల్ప డ్డారని ఆరోపించారు. ఫిరాయింపుల విషయంలో గతంలో తప్పు చేశానని కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో పార్టీ ఫిరాయింపులకు పాల్పడటం తో పాటు కొందరిని మంత్రులుగా కూడా చేశారని తెలిపారు.తాము పార్టీని ఫిరాయించింది నిజమే అయితే బీఆర్ఎస్ పార్టీ తమకు నోటీసులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. పార్టీ పరంగా కూడా తమపై ఎందుకు పిటిషన్ వేయలేదని ప్రశ్నిం చారు. మా వేతనం నుంచి ప్రతి నెల రూ.5 వేలు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి జమ అవుతున్నాయని వెల్లడించారు.

## నేను అసలు కాంగ్రెస్ సభ్యత్వమే తీసుకోలేదు: కేటీఆర్ వ్యాఖ్యలకు దానం కౌంటర్

హైదరాబాద్:ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పు రాజకీయ దుమారం రేపుతున్న వేళ, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తనపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. ముఖ్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్పీకర్ తనకు క్లీన్ చిట్ ఇవ్వడంపై స్పందిస్తూ, తాను ఎక్కడా నిబంధనలను ఉల్లంఘించలేదని స్పష్టం చేశారు."ముఖ్యమంత్రి పదవి పోయిందని కేసీఆర్ కంటే కేటీఆరే ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. పదవి తమ ఆస్తి అని కొందరు భ్రమపడుతున్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎంత ప్రయత్నించినా సీఎంను డీమోరలైజ్ చేయడం వారి వల్ల కాదు" అని దానం ఎద్దేవా చేశారు. అసలు నిన్న జరిగిన బీఆర్ఎస్ ఎల్పీ సమావేశానికి తనను ఎందుకు పిలవలేదని ఆయన ప్రశ్నించారు.తాను కేవలం పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేశానని, ఎక్కడా అధికారికంగా కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదని దానం వెల్లడించారు. శాసనసభలో పార్టీ విప్‌ను ఎప్పుడూ ఉల్లంఘించలేదని, పార్టీకి వ్యతిరేకంగా పనిచేయలేదని గుర్తు చేశారు. ఒకవేళ స్పీకర్ తీర్పు తనకు వ్యతిరేకంగా వచ్చినా, యుద్ధ రంగం నుండి వచ్చిన వాడిలా ఉప ఎన్నికల్లో గెలిచి చూపేవాడినని ధీమా వ్యక్తం



చేశారు.తాను సికింద్రాబాద్ ఎంపీగా ఓడిపోవడానికి బీఆర్ఎస్, బీజేపీల అపవిత్ర కలయికే కారణమని ఆయన ఆరోపించారు. ఒకవేళ తాను ఎంపీగా గెలిచి ఉంటే ఈ వివాదమే ఉండేది కాదన్నారు. ఖైరతాబాద్ ప్రజల సైనికుడిగా పనిచేస్తానని, రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ ఆశించినట్టే ఫలితాలు ఉంటాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేవలం వ్యక్తిగత స్వార్థం కోసమే ప్రతిపక్షాలు సీఎంపై బురద చల్లుతున్నాయని మండిపడ్డారు.

## తెలంగాణ నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా ప్రమాణ స్వీకారం

హైదరాబాద్:తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా శివ్ ప్రతాప్ శుక్లా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ ఆయనతో ప్రమాణం చేయించారు. అయితే, ఉత్తరప్రదేశ్‌కు చెందిన శుక్లా అనూహ్యంగా తెలుగులో ప్రమాణం చేసి అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచారు. ఈయన తెలంగాణకు నాల్గవ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. వీరితో పాటు హిమాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ బి.శివధర్ రెడ్డి తదితర




ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.ప్రమాణ స్వీకారం అనంతరం గవర్నర్ శుక్లాకు ముఖ్యమంత్రి, ఇతర ప్రముఖులు పుష్పగుచ్ఛాలు అందించి శు భాకాంక్షలు తెలిపారు. కాగా, ఈ నెల 16వ తేదీ నుంచి రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అదే రోజున ఉభయ సభలను ఉద్దేశించి కొత్త గవర్నర్ ప్రసంగించనున్నారు.గతవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా ఉన్న శుక్లాను తెలంగాణకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు తెలంగాణ గవర్నర్‌గా ఉన్న జిష్ణు దేవ్ వర్మను మహారాష్ట్రకు గవర్నర్‌గా నియమించారు.ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు చెందిన శివ్ ప్రతాప్ శుక్లా, విద్యార్థి దశ నుంచే ఏబీవీపీలో చురుకుగా పనిచేశారు. 1989లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంలో పలు కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహించారు. అనంతరం 2016లో రాజ్యసభకు ఎన్నికై, కేంద్రంలోని మోదీ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా కూడా సేవలు అందించారు. 2023 ఫిబ్రవరిలో హిమాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు.

## కావూరి సాంబశివరావు కన్నుమూత..

హైదరాబాద్: తెలుగు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి కావూరి సాంబశివరావు (82) తుదిశ్వాస విడిచారు. గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని స్టార్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈ ఉదయం కన్నుమూశారు. ఈ విషయాన్ని ఆయన కుటుంబ సభ్యులు అధికారికంగా ధృవీకరించారు.

**విద్యార్థి దశ నుంచి కేంద్ర మంత్రి వరకు:**

1943లో జన్మించిన కావూరి సాంబశివరావు వరంగల్ నిట్ (అప్పట్లో ఆర్ఈసీ) నుంచి ఇంజనీరింగ్ పట్టా పొందారు. రాజకీయాలపై మక్కువతో కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన ఆయన, అంచెలంచెలుగా ఎదిగారు. మొత్తం ఐదుసార్లు ఎంపీగా గెలుపొందిన కావూరి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్ర జౌళిశాఖ మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.



**ఐదు దశాబ్దాల రాజకీయ ప్రయాణం:**

కావూరి రాజకీయ ప్రస్థానం లోక్‌సభలో అప్రతిహతంగా సాగింది. 8, 9, 12, 14, 15వ లోక్‌సభలకు ఆయన ప్రాతినిధ్యం వహించారు. 1984, 1989, 1998లో మచిలీపట్నం నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందగా, ఆ తర్వాత 2004, 2009 ఎన్నికల్లో ఏలూరు నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన వరకు కాంగ్రెస్‌లో అత్యంత ప్రభావవంతమైన నేతగా ఉన్న ఆయన, 2014 తర్వాత బీజేపీలో చేరారు. అయితే గత దశాబ్ద కాలంగా ఆయన రాజకీయాలకు కొంత దూరంగా ఉంటూ విశ్రాంతి తీసుకుంటు న్నారు.కావూరి సాంబశివరావుకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. విశాఖపట్నం ఎంపీ, నందమూరి బాలకృష్ణ చిన్నల్లుడు అయిన శ్రీ భరత్... కావూరి సాంబశివరావుకు స్వయానా మనవడు (కుమార్తె కుమారుడు). కావూరి మృతి పట్ల తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్‌చిట్... తీవ్రంగా స్పందించిన బీజేపీ ఎంపీ

హైదరాబాద్: గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచి ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇవ్వడంపై బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె లక్ష్మణ్ స్పందించారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. ఈ ఎమ్మెల్యేలపై విచారణ పేరుతో కాలం వెళ్లబుచ్చి, ఇప్పుడు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు చందంగా క్లీన్ చిట్ ఇచ్చారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రాన్ని గత కొంతకాలంగా పార్టీ ఫిరాయింపులకు ఒక ప్రయోగశాలగా మార్చారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పార్టీ కండువాలు కప్పారని, కానీ ఇప్పుడు మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.



నైతిక విలువలకు, ప్రజాతీర్పుకు గౌరవం ఇచ్చే పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోతామని తెలిసి కూడా నాడు వాజపేయి ప్రభుత్వం ఫిరాయింపులను ప్రోత్సహించలేదని అన్నారు.తెలంగాణలోని ఫిరాయింపులపై ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి రాజ్యాంగమే నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటులో నీతులు చెప్పే రాహుల్ గాంధీ, తెలంగాణలో వారి పార్టీ నాయకులు చేసే ఊసరవెల్లి రాజకీయాలపై మాట్లాడటం లేదని విమర్శించారు. ఫిరాయింపుల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరిని మించి ఒకరు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. దీనిపై న్యాయపరంగా పోరాటం చేస్తూ, కాంగ్రెస్ తీరును ప్రజల్లోకి తీసుకువెళతామని అన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## యుద్ధం ఇస్తున్న అతిచక్కని అవకాశం!

చరిత్రను గుర్తుంచుకోవటం కష్టం. మరిచిపోవటం సులభం. మంచిపనులు చేసినవాళ్లే దాన్ని గుర్తుచేస్తూ భవిష్యత్తు తరాలకు ప్రేరణగా ఉంటారు. తప్పని కచ్చితంగా తెలిసి దారుణాలకూ దురాగతాలకూ దౌర్జన్యాలకూ పాల్పడినవారు చరిత్రను తేలికగా మర్చిపోతారు. ప్రజలు దాన్ని మర్చిపోయేలానూ చేస్తారు. వ్యక్తులకైనా దేశాలకైనా ఇదే వర్తిస్తుం. ఇరాన్‌పై బాంబులు కురిపిస్తూ, రోజుకో విధంగా యుద్ధ కారణాలను వినిపిస్తోన్న అమెరికాకు అసలు ఉన్న చరిత్రే తక్కువ. అందులోనూ మరుపు చాలా ఎక్కువ. ఎలాంటి యుద్ధ ప్రకటన లేకుండా, ఐక్యరాజ్యసమితిలో సమస్యను చర్చించకుండా, వేలా ప్రాణాల ఉసురుపోసుకుంటూ, ఉన్మత్తతతో ఊగిపోతూన్న అమెరికా అధ్యక్షుడు.. తన చర్యల వల్ల చరిత్రలో ఒక గొప్ప అవకాశం వచ్చిందనీ దాన్ని ఇరాన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. అసలు ఇరాన్‌లో ఇస్లామిక్ విప్లవం రావటానికీ, ఆ తర్వాత అది తన పదఘట్టనల కింద ప్రజాస్వామ్యాన్ని నలిపివేయడంలోనూ అమెరికా పాత్రే కీలకం. ఆ చేదు చరిత్ర ట్రంప్‌లాంటి అమెరికా పాలకులకు ఇప్పుడు గుర్తుకు రావటంలేదు. గుర్తుచేసిన వాళ్లను జాతివ్యతిరేకులుగా ముద్రలు వేస్తున్నారు పశ్చిమాసియా దేశాలను వాటి మానాన వాటిని వదలివేస్తే అవన్నీ నిజమైన ప్రజాస్వామ్యం శగా కొన్ని అడుగులైనా తప్పనిసరిగా వేసేవి. కానీ చమురు సంపదలపై గుత్తాధిపత్యాన్ని నెలకొల్పుకొనే లక్ష్యంతో ప్రజాబలంతో అక్కడ ప్రభుత్వాలు ఏర్పడకుండా ముందుగా బ్రిటన్, ఆ తర్వాత అమెరికా శక్తివంచన లేకుండా పనిచేశాయి. అందుకే అమెరికా ప్రాపకంలోని పశ్చిమాసియాలో ప్రజాస్వామిక ప్రభుత్వాలూ లేవు. బహుళపార్టీలు కలిగిన రాజకీయ వ్యవస్థలూ లేవు. లౌకికవాదం ఉన్నచోట భిన్నాభిప్రాయాలకు తావు ఉంటుం. అవి ఉన్నచోట ప్రజాస్వామ్య రాజకీయాలు ఉంటాయి. పశ్చిమాసియాలో అలాంటివి బలపడకుండా ఉండటానికి మతశక్తులకూ రాజరికాలకూ అమెరికా వెన్నుదన్నుగా నిలిచిం. ప్రజాస్వామ్యశక్తులు ఏదోవిధంగా బలపడిన చోట వాటిని నిర్వీర్యంచేసే దాకా నిద్రపోలేదు. బహుళపక్ష రాజకీయాలు ఉంటే ఆర్థిక విధానాల మంచిచెడులపై విశ్లేషణలు వస్తాయి. విదేశీ కంపెనీలు తరలించే సొమ్ముల లెక్కలు తేలుతాయి. ఈ బెడద లేకుండా ఉండాలంటే అక్కడి దేశాలను నయానో భయానో ప్రజాస్వామ్యానికి దూరంగా ఉంచాలి. 20వ శతాబ్దంలోనూ రాజరికాలనూ, నియంతృత్వాలనూ చలాయించాలని చూసే స్థానిక పాలకులకూ ఆ ధోరణి నచ్చించమురు సంపదపై ఆపత్యం కోసం ఇరాన్‌లో ప్రజాస్వామ్యాన్ని బలిపెట్టటానికి అమెరికా ఏమాత్రం వెనుకాడలేదు. రాజరికపు అధికారాలకు కత్తెర వేయాలనే డిమాండుతో ఇరాన్ ప్రజలు 1906లోనే ఉద్యమించారు. టెహరాన్ వీధులను ఆందోళనలతో హోరెత్తించారు. ప్రజల ఒత్తిడితో ఆనాటి రాజు షా మొజాఫర్ అద్--దిన్‌కు నేషనల్ అసెంబ్లీని (పార్లమెంట్) ఏర్పాటుచేయక తప్పలేదు. కొత్త రాజ్యాంగమూ రూపొంం. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందూ ఆ తర్వాతా ఏర్పడిన అల్లకల్లోల పరిస్థితుల్లో 1921లో రెజాఖాన్ పహ్లావీ అధికారాన్ని చేపట్టి రాజుగా (షా) ప్రకటించుకున్నాడు. అప్పటికి 20 ఏళ్ల ముందే బ్రిటన్‌కు చెందిన వ్యాపారవేత్తకు ఇరాన్‌లో చమురు అన్వేషణపై గుత్తాధిపత్యాన్ని కట్టబెట్టారు. భారీగా ఉన్న చమురు నిల్వలను వెలికితీసి అమ్మటానికి ఆంగ్లో--ఇరానియన్ కంపెనీ ఏర్పడిం. పేరులో ఇరానీ ఉన్నా లాభాల్లో ఇరాన్ ప్రభుత్వానికి దక్కేది చాలా తక్కువ. అందుకే చమురు సంపదపై గుత్తాధిపత్యంతో విపరీత లాభాలను ఆర్జిస్తున్న ఆంగ్లో--ఇరానీ కంపెనీని జాతీయం చేయాలని ప్రజలందరూ కోరుకున్నారు. ఆ ప్రజాకాంక్షకు ప్రతీకగా నిచిన వారిలో నేషనల్ ఫ్రంట్‌కు నాయకుడైన ముహమ్మద్ మొసాద్దేగ్ ప్రముఖుడు. ప్రపంచబ్యాంకు అంటేనే అమెరికాకు అనుకూలం. అట్లాంటి ఆ బ్యాంకు ఇచ్చిన లెక్కలే చమురు దోపిడీని బట్టబయలు చేశాయి. 1914--1951 మధ్య 3.64 బిలియన్ డాలర్ల లాభాన్ని ఆంగ్లో--ఇరానియన్ కంపెనీ పొంం. ఇరాన్ ప్రభుత్వానికి వచ్చింది 50 మిలియన్ డాలర్లు మాత్రమే. వనరులున్న దేశానికి కంటే మూడురెట్లు (1.5 బిలియన్ డాలర్లు) బ్రిటన్‌కు పన్నుల రూపంలో దక్కిం. చమురుపై గుత్తాధిపత్యాన్ని తొలగించటం ఆనాటి రాజకీయాలకు కేంద్ర బిందువైం. మొసాద్దేగ్‌ను ప్రధానిని చేయాలని పార్లమెంట్ రెజాషాపై ఒత్తిడి తెచ్చిం. గత్యంతరంలేక దానికి ఆమోదం తెలిపారు. చమురును జాతీయం చేయాలని పార్లమెంట్ ఏకగ్రీవంగా తీర్మానించిం. దీంతో బ్రిటన్, అమెరికాలు ఉక్కిపడ్డాయి. ఇరాన్ చమురు బయటకు వెళ్లకుండా బ్రిటన్ ఆంక్షలు ఫించిం. జాతీయం చేసినందుకు నష్టపరిహారం ఇస్తామన్నా ఆంగ్లో--ఇరానియన్ కంపెనీ అంగీకరించలేదు. చమురుకు తోడు ఇతర ఆర్థిక ఆంక్షలనూ బ్రిటన్ ఫించిం. ఆంక్షలు ఇరాన్‌ను కుంగదీయటం మొదలుపెట్టాయి. వేలాదిమంది ఉద్యోగాలను కోల్పోయారు. విసిగిపోయిన మొసాద్దేగ్ ఒక దశలో రాజీనామా చేసినా ప్రజలు ఆందోళనలు చేసి మళ్లీ అధికారాన్ని కట్టబెట్టారు. చమురు రంగం జాతీయం చేయటానికే మొసాద్దేగ్ పరిమితం కాలేదు. చాలా సంస్కరణలనూ తీసుకువచ్చారు. వెట్టిచాకిరీని నిర్మూలించారు. భూస్వాములపై 20 శాతం పన్నులువేశారు. నిరుద్యోగ భృతిని ఏర్పాటుచేశారు. గ్రామాల్లో సౌకర్యాలను మెరుగుపరచారు. రాజకీయ స్వేచ్ఛను కృంచారు. మహిళా హక్కులకు రక్షణ ఇచ్చారు.ప్రజాస్వామ్యం ఇరాన్‌లో అట్లా బలపడుతున్న తరుణంలో ఆపరేషన్ అజాక్స్ పేరుతో మొసాద్దేగ్ ప్రభుత్వాన్ని కూల్చటానికి అమెరికా, బ్రిటన్‌లు పావులు కదిపాయి. పార్లమెంటు అధికార్నా కుదించి షాకు అడ్డులేకుండా చేయటానికి అలజడులు లేవదీశాయి. ప్రజాప్రతినిధులకు లంచాలు ఇచ్చారు. అమెరికా, ఇరాన్ ప్రసార సాధనాల్లో మొసాద్దేగ్‌కు వ్యతిరేకంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కమ్యూనిస్టు పార్టీతో మొసాద్దేగ్‌కు సంబంధాలు ఉన్నాయంటూ ఆరోపణలను ఎక్కుపెట్టారు. మతపెద్దలకు సీఐఏ ఏజెంట్లు మారుపేర్లతో ఫోన్లుచేసి భయపెట్టారు. బాంబులు పెట్టి ఒక మతపెద్ద నివాసాన్ని ఫ్చేవేశారు. డబ్బులిచ్చి వీధి రౌడీలతో విధ్వంసం సృష్టించారు. వందల్లో ప్రజలు చనిపోయారు. దేశంలో చెలరేగిన అల్లకల్లోలం అంతా మొసాద్దేగ్ వల్లేనని నమ్మించేలా భయానక వాతావరణాన్ని సృష్టించారు. చివరిగా మిలటరీలో తమ అనుకూలశక్తు్న ఊసిగొల్పి ప్రధానమంత్రిని జైల్లో పెట్టించారు. ఇరాన్‌లో అట్లా ప్రజాస్వామ్యం గొంతునులిమేశారు. అప్పట్లో ఇరాన్‌లో సీఐఏ ఏజంటుగా పనిచేసిన డాన్ విల్బర్ అవన్నీ కళ్లకుకట్టినట్లుగా తన నివేదికల్లో రాశారు. ఆపరేషన్ అజాక్స్ తర్వాత 1979 వరకూ అమెరికా అండతో షా పూర్తి నియంతృత్వాన్ని ఏర్పరచారు. చమురుపై కొత్త ఒప్పందం కురిం. అంగ్లో--ఇరానీ కంపెనీ పేరు బ్రిటిష్ పెట్రోలియంగా మారిం. 40 శాతం షేర్లు బ్రిటిష్ కంపెనీకి దక్కితే మరో 40 శాతం షేర్లను అయిదు అమెరికన్ కంపెనీలు పంచుకున్నాయి. మిగతా 20 శాతం షేర్లు ఫ్రెంచ్, డచ్ కంపెనీలకు వెళ్లాయి. 25 ఏళ్ల షా పాలనలో వైట్ రెవల్యూషన్ పేరుతో చేపట్టిన చర్యలు అసమానతలను విపరీతంగా పెంచాయి. విపక్ష నాయకులను జైళ్లలో కుక్కారు. అమెరికా నుంచి ఆయుధాలను లెక్కలేనట్లుగా కొన్నారు. 1972--76 మధ్య 10 బిలియన్లను ఆయుధాలకోసం ఖర్చుపెట్టారు. వ్యవసాయంలో యాంత్రీకరణతో రైతులకు ఉపాధి పోవటంతో నగరాలకు వలస వచ్చారు. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాల సరుకుల దిగుబడులతో స్థానిక ఉత్పత్తులూ వ్యాపారాలూ దెబ్బతిన్నాయి. మతసంస్థల భూములను స్వాధీనం చేసుకోవాలని చూడటంతో అలజడి మొదలైం.

# కలిసికట్టుగా ముందుకు వెళదాం దర్శిని అభివృద్ధి పథంలో నడిపిద్దాం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి 'ఉద్ఘాటన'



రాయల్ జర్నలిజం దర్శి (మార్చి) 11 :ఓడిన గెలిచిన నీ వెంటే ఉంటా దర్శి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటా దర్శిని అభివృద్ధి వైపు నడిపిస్తా మీరు చూస్తున్నారు 20 నెలల కూటమిపాలనలో దర్శిలో అభివృద్ధి ఎలా జరుగుతుందో, లబ్ధిదారులందరికి ఎలా సంక్షేమ పథకాలు అందుతున్నాయో చూస్తున్నారు.మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వంలో జరిగిన విధ్వంసం నుండి ఇప్పుడిప్పుడే మనం కోలుకొని వికాసం వైపు అడుగులు వేస్తున్నాం కులమతాల మధ్య చిచ్చుపెటుతో అభివృద్ధికి ఆమడ దూరంగా ప్రజల అవసరాలను పట్టించుకోని వైసీపీ తిరిగి 15 ఏళ్లు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అందుకు మనమందరం కలిసికట్టుగా ముందుకు వెళ్లాలి. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఐక్యంగా ప్రజల కోసం పనిచేయాలి మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారు, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు గారు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు చేస్తున్న కృషి మనం ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. మీరు చూస్తున్నారు మీకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పనిచేస్తూ దర్శి అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతూ మీ ఇంటి ఆడబిడ్డ వలె మీకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వెళుతున్నానని ఆమె వివరించారు. గత ఏడాది ప్రసన్నాంజనేయ స్వామి వారి తిరుణాల చూశాను ఈ ఏడాది చూస్తున్నాను ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఆనందంగా ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా కలిసికట్టుగా ఆనందంతో తిరునాళ్ల జరుపుకోగలుగుతున్నాం.గత ఎన్నికల్లో జరిగిన ఘర్షణలు, అలజడులు, అన్యాయాలు, అక్రమాల నుండి మనం కోలుకొని అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాం. మీరందరూ చూస్తున్నారు వైసిపి వారు అధికారం లేకపోయినా రప్ప రప్ప అంటూ సినిమాల వలె ప్రజలను బెదిరిస్తూ దౌర్జన్యాలు చేస్తూ ఇంకా వారి నిజ రూపాన్ని మనం చూస్తున్నాం అందుకే మనకి అలాంటి యుద్ధం నకర ప్రభుత్వం కాకుండా... ప్రజా ప్రభుత్వం అవసరం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అవసరం ఇదే ఐక్యతతో అభివృద్ధి ప్రభుత్వాన్ని ఆదరిద్దాం... అభిమానిద్దాం... దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న తెలుగుదేశం ప్రభుత్వాన్ని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో దర్శిలో జెండా ఎగరవేదం అభివృద్ధిని కొనసాగించుకుందాం. మీరు చూస్తున్నారు ఈ 20 నెలల కూటమి పాలనలో దర్శిలో ఎలా అభివృద్ధి పరుగులు తీస్తుందో ప్రజలు అందరూ గమనిస్తున్నారు. ఆనాడు ఐదేళ్లు వైసిపి వదిలేసిన ప్రాజెక్టులను మళ్ళీ ముందుకు తీసుకు వెళుతున్నాం. దర్శిని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నాం. దర్శిలో మినీ స్టేడియం, టిటిడి కళ్యాణ మండపం, కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం, డిగ్రీ కాలేజీ నిర్మాణం, ఆర్టీసీ డిపో నిర్మాణం, ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం, అన్నా క్యాంటీన్ ఏర్పాటు, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ లో తిరిగి ప్రారంభించడం తోపాటు మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా అందరికీ తాగునీరు అందించే లక్ష్యంతో మనం ముందుకు వెళుతున్నాం. గ్రామాలలో అభివృద్ధి వెలుగులను చూపిస్తున్నాం ఇలా మన కూటమి ప్రభుత్వం అభివృద్ధి ప్రభుత్వం అని నిరూపించుకోగలుగుతున్నాం మన ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉంది అభివృద్ధి ప్రభుత్వాన్ని ఆదరిద్దాం దర్శిలో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జెండా ఎగరవేద్దామని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రసంగించారు.

# పోలీసు లాంఛనాలతో హెడ్ కానిస్టేబుల్ వీరరాజు అంతిమయాత్ర

## వీరరాజు మృతి పట్ల సంతాపం తెలిపిన జిల్లా ఎస్పీ



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 11:
ప్రస్తుతం ఇంకొల్లు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న వేటపాలెంకు చెందిన హెడ్ కానిస్టేబుల్ గలభా వీరరాజు (56) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. వీరరాజు మృతి పట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. సమర్థవంతంగా విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమని, వారి కుటుంబానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వీరరాజు స్వగ్రామమైన వేటపాలెంలో జిల్లా పోలీసు అధికారులు బుధవారం పోలీసు లాంఛనాలతో ఆయనకు అంత్యక్రియలు నిర్వహించారు. చీరాల డీఎస్పీ ఎండీ. మోయిన్, ఇతర పోలీసు అధికారులు వీరరాజు పార్థివ దేహానికి పూలమాలలు వేసి ప్రగాఢ నివాళులర్పించారు. వేటపాలెం గ్రామానికి చెందిన జి. వీరరాజు 1991లో ఏఆర్ కానిస్టేబుల్ గా పోలీసు శాఖలోకి ప్రవేశించి అనంతరం సివిల్ విభాగానికి బదిలీ అయ్యారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లలో సమర్థవంతంగా విధులు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. ప్రస్తుతం ఆయన ఇంకొల్లు పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్నారు. గత కొంతకాలంగా గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న ఆయన, మార్చి 3న సెలవుపై వెళ్లి గుంటూరు రమేష్ హాస్పిటల్ లో చికిత్స పొంది స్టెంట్ వేయించుకున్నారు. మార్చి 7న డిస్చార్జ్ అయి ఇంటికి వచ్చిన ఆయనకు, తిరిగి 9వ తేదీన గుండెనొప్పి రావడంతో చీరాలలోని గోరంట్ల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించగా, అప్పటికే ఆయన తుది శ్వాస విడిచినట్లు వైద్యులు నిర్ధారించారు. వీరరాజు స్వగ్రామంలో ఉంచిన ఆయన పార్థివ దేహానికి పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, బంధువులు, శ్రేయోభిలాషులు నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం డీఎస్పీ లక్ష రూపాయల నగదును వీరరాజు భార్య వెంకట కృష్ణవేణికి అందజేశారు. అనంతరం స్థానిక శ్మశాన వాటికలో పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. ఈ కార్యక్రమంలో చీరాల డీఎస్పీ ఎండీ. మోయిన్, ఆర్.ఐ. షేక్. మౌలుద్దీన్, ఇంకొల్లు సీఐ వై.వి. రమణయ్య, ఎస్సై జి. సురేష్, వేటపాలెం ఎస్సై పి. జనార్ధన్, ఇతర పోలీసు సిబ్బంది, కుటుంబసభ్యులు, బంధువులు, స్థానికులు పాల్గొన్నారు.




# జాతీయస్థాయి చిత్రలేఖన పోటీల్లో రాణించిన ఈపూరుపాలెం విద్యార్థులు

## విజేతలకు కలాం మురళీ స్పేస్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అభినందనలు

రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 11:
జాతీయస్థాయి చిత్రలేఖన పోటీల్లో రాణించిన విద్యార్థులకు ఆర్టిస్టు కూరపాటి నారాయణ ఆధ్వర్యంలో కలాం మురళీ స్పేస్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతినిధులు బుధవారం ఈపూరుపాలెం జడ్పీ గరల్స్ హైస్కూలులో అభినందనలు తెలియజేశారు. ఫిబ్రవరి 28న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆర్టిస్ట్ పి. రమేష్ ఆధ్వర్యంలో డ్రీమ్ యంగ్ అండ్ చిల్డ్రన్స్ అకాడమీ, ఫైన్ ఆర్ట్స్ ఫౌండేషన్ ట్రస్ట్ నిర్వహించిన 13వ ఆల్ ఇండియా యూత్ అండ్ చిల్డ్రన్స్ ఆర్ట్ కాంపిటీషన్‌లో ఆర్టిస్టు కూరపాటి నారాయణ ఆధ్వర్యంలో మండలంలోని ఈపూరుపాలెం జడ్పీ గరల్స్ హైస్కూలు నుండి 25 మంది విద్యార్థినులు, చీరాల ఉమెన్స్ కాలేజీ నుండి 7గురు, ఈపూరుపాలెం జడ్పీ బాయిస్ హైస్కూలు నుంచి ఒకరు, ఏపీ మోడల్ హైస్కూలు నుండి ఇద్దరు, బిఫార్మసీ విద్యార్థిని ఒకరు మొత్తం 37 మంది ఈ పోటీల్లో పాల్గొనగా బిఫార్మసీ విద్యార్థిని అఖిల నాగశ్రీఆల్ ఇండియా యువ చిత్రకళారత్న అవార్డు, 9 బంగారు పతకాలు, 6 రజిత పతకాలు సాధించి విజేతలుగా నిలిచారు. మిగిలిన వారు మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారు. బుధవారం ఈపూరుపాలెం జడ్పీ గరల్స్ హైస్కూలులో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కలాం మురళీ స్పేస్ ట్రస్ట్ ఛైర్మన్, విశ్రాంత డీఆర్డీవో సైంటిస్ట్ అందె



మురళీవరప్రసాద్, ప్రముఖ రచయిత వడలి రాధాకృష్ణ, ఆర్టిస్ట్ కూరపాటి నారాయణ, హైస్కూలు హెచ్ఎం హోనరా, ఇంచార్జి హెచ్ఎం శ్రీవల్లి, డ్రాయింగ్ టీచర్ శైలజ, కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వేగం పెంచండిపలు ప్రాజెక్టులకు భూసేకరణపై జాయింట్ కలెక్టర్ దిశా నిర్దేశం

రాయల్ జర్నలిజం (ఒంగోలు) మార్చి 11 :
రామాయపట్నం పోర్టు, బీపీసీఎల్, ఇండోసోల్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ అంశాలపై జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి సమీక్షించారు. కందుకూరు సబ్ కలెక్టర్ .డి.హిమ వంశీతో కలిసి సంబంధిత అధికారులతో బుధవారం ప్రకాశం భవనములోని తన చాంబర్లో ఆమె చర్చించారు. భూ సేకరణలో పురోగతి, పెండింగ్ కేసులపై ఆరా తీశారు. వీటిని సత్వరం పూర్తిచేసేలా చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు నాగిరెడ్డి, నాసరయ్య, ఇండోసోల్ కంపెనీ ప్రతినిధులు ఐ.వి.రెడ్డి, క్రాంతి కుమార్ రెడ్డి, పోర్టు, మ్యారీటైం బోర్డు అధికారులు, సంబంధిత మండలాల తహసిల్దార్లు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# గల్ఫ్ ఉద్రిక్తతలపై ఆందోళన అవసరం లేదు

- రొయ్యల రైతులు పానిక్ హార్వెస్టింగ్ చేయొద్దు
- వదంతులను నమ్మకుండా శాస్త్రీయంగా అక్వాకల్చర్ కొనసాగించాలి
- షిప్పింగ్ కంటైనర్ల కొరతపై ప్రచారం అసత్యం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి, మార్చి 11: గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రొయ్యల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్థక, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బుధవారం విజయవాడ క్యాంప్ కార్యాలయం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ ఆథారిటీ (ఆప్సడా) కో-వైస్ ఛైర్మన్, నాన్-ఆఫీషియల్ కమిటీ సభ్యులు, అక్వాకల్చర్ అడ్వైజరీ కమిటీ సభ్యులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రస్తుత పరిస్థితులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియా లో వచ్చిన వార్తలు, మధ్యప్రాచ్య ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు మన దేశ సముద్ర ఆహార ఎగుమతులపై చూపే ప్రభావం గురించి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మధ్యప్రాచ్య (గల్ఫ్) ప్రాంతంలో జరుగుతున్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా మీడియాలో వచ్చిన వార్తల వల్ల కొంతమంది ఆక్వా రైతుల్లో ఆందోళన నెలకొన్నట్లు తెలిపారు. సముద్ర ఆహార ఎగుమతులపై ప్రభావం ఉంటుందనే భయంతో ముందస్తు లేదా పానిక్ హార్వెస్టింగ్ చేయడం సరికాదని రైతులకు సూచించారు. భారతదేశం నుండి జరిగే మొత్తం సముద్ర ఆహార ఎగుమతుల్లో మధ్యప్రాచ్య దేశాలకు వెళ్లేది కేవలం 3,4 శాతం మాత్రమేనని, అది కూడా ప్రధానంగా హోర్ముజ్ జలసంధి ద్వారా జరుగుతుందని తెలిపారు. ఇతర దేశాలకు యూరోపియన్ యూనియన్ , అమెరికా , జపాన్, చైనా వంటి దేశాలకు వెళ్లే సముద్ర ఆహార కంటైనర్లు రెడ్ సీ సూయెజ్ కాలువ మార్గం, కేప్ ఆఫ్ గుడ్ హోప్ మార్గం, చైనా సముద్ర మార్గం ద్వారా నిర్బంధం లేకుండా కొనసాగుతున్నాయని చెప్పారు. అందువల్ల ప్రస్తుత పరిస్థితులు భారతదేశ సముద్ర ఆహార ఎగుమతులపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశాలు లేవని స్పష్టం చేశారు.

**అమెరికా టారిఫ్‌లతో పోటీ సామర్థ్యంపై ప్రభావం లేదు**

అమెరికా మార్కెట్‌లో డిమాండ్ 2026 మార్చి నెలాఖరుకు మెరుగుపడే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా సీ ఫుడ్ ఎక్స్పో నార్త్ అమెరికా (మార్చి 15--17, 2026, బోస్టన్, అమెరికా) అనంతరం డిమాండ్ పెరిగే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అమెరికా మార్కెట్‌లో సాధారణంగా 50 మరియు 60 కౌంట్ రొయ్యలకు మంచి డిమాండ్ ఉంటుందని, ఇవి ఆంధ్రప్రదేశ్ రైతులు సాధారణంగా ఉత్పత్తి చేసే సైజులు కావున ఆ కౌంట్ వచ్చే వరకు మధ్యస్థ పట్టుబడులు చేయనవసరం లేదన్నారు. భారతీయ రొయ్యలపై అమెరికా విధించే సుమారు 20 శాతం టారిఫ్ ఇతర పోటీ దేశాలపై ఉన్న టారిఫ్‌లతో సమానంగా ఉండటం వల్ల అంతర్జాతీయ సముద్ర ఆహార ఎగుమతి మార్కెట్‌లో భారతదేశ పోటీ సామర్థ్యం కొనసాగుతుందని మంత్రి తెలిపారు.

**షిప్పింగ్ కంటైనర్ల కొరతపై ప్రచారం అసత్యం**

ప్రస్తుతం షిప్పింగ్ కంటైనర్ల కొరత ఉందని ప్రచారం జరుగుతున్న వార్తలు అసత్యమని మంత్రి స్పష్టం చేశారు. కంటైనర్ల కొరత కారణంగా ఎగుమతులు ప్రభావితం అవుతున్న పరిస్థితి ప్రస్తుతం లేదని, అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కంటైనర్లు ఇప్పటి వరకు వెనక్కి రాలేదని తెలిపారు. ఎగుమతుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు, రైతులకు సమయానుకూల సూచనలు అందించేందుకు ప్రతి నెల చివరి వారంలో ఆప్సడా డైరెక్టర్లు, అక్వాకల్చర్ అడ్వైజరీ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భారతదేశం , యూరోపియన్ యూనియన్ మధ్య కొనసాగుతున్న ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చర్చలు పూర్తైతే భారత సముద్ర ఆహార ఎగుమతులకు మరింత మార్కెట్ అవకాశాలు లభించి భవిష్యత్తులో ఎగుమతులు పెరగడానికి దోహదపడతాయని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

**ఆక్వా రైతులు ఆందోళన చెందొద్దు**

ఆక్వా రైతులు భయంతో లేదా ముందస్తు హార్వెస్టింగ్ చేయనవసరం లేదని, ఇలా చేయడం వల్ల మార్కెట్‌లో ఒకేసారి అధిక సరఫరా ఏర్పడి రొయ్యల ధరలు పడిపోవడం, రైతులకు ఆర్థిక నష్టం కలగడం జరిగే అవకాశం ఉందన్నారు. రైతులు ఎగుమతిదారులు మరియు మత్స్యశాఖ అధికారుల సలహాలతో తమ ప్రణాళిక ప్రకారం కల్చర్ సైకిల్ పూర్తయ్యాక మాత్రమే సరైన సమయంలో హార్వెస్టింగ్ చేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యశాఖ అంతర్జాతీయ పరిణామాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎగుమతిదారులు, ప్రాసెసింగ్ యూనిట్లు , ఇతర సంబంధిత భాగస్వాములతో సమన్వయం చేస్తూ రాష్ట్రం నుండి సముద్ర ఆహార ఎగుమతులు నిరాటంకంగా కొనసాగేందుకు చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని రొయ్యల రైతులు నిరాధారమైన వార్తలు , వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా, శాస్త్రీయ విధానంలో అక్వాకల్చర్ కార్యకలాపాలను కొనసాగించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు.

# రాజముద్ర, క్యూ ఆర్ కోడ్ లతో పాస్ పుస్తకాలు

## దిరుసుమర్రులో 375 రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను అందించిన ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరంమార్చి 11 : రైతులకు, భూ యజమానులకు రాజముద్ర, క్యూ ఆర్ కోడ్ లతో పాస్ పుస్తకాలను అందిస్తున్నామని, గ్రామ సభల ద్వారా పాస్ పుస్తకాలను అందిస్తున్నామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం దిరుసుమర్రు గ్రామంలో బుధవారం జరిగిన గ్రామ సభలో నూతన భూ హక్కు పత్రాల పాస్ పుస్తకాలను 375 మంది రైతులకు ఎమ్మెల్యే అంజిబాబు అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను హై - సెక్యూరిటీ ఫీచర్లతో రూపొందించారని, పాత పాస్ బుక్స్‌లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఫొటో ఉండగా, కొత్తవి రాష్ట్ర రాజముద్ర (అధికారిక గుర్తు)తో ముద్రించి ఉంటాయన్నారు. ఈ పుస్తకాలపై క్యూఆర్ కోడ్ ప్రధాన ఆకర్షణగా ఉంటుందని, ఈ పాస్ బుక్స్ లైవ్ వెబ్ ల్యాండ్ డేటాబేస్ నుంచి వివరాలు తీసుకొని ముద్రించినవని, ఎలాంటి తప్పులూ లేకుండా కచ్చితమైన సమాచారం ఉంటుందన్నారు. హై - సెక్యూరిటీ ఫీచర్ల కారణంగా వీటిని ట్యాంపరింగ్, కాపీ చేయడం అసాధ్యమన్నారు. ఇక బ్యాంక్ లోన్ల కోసం పాస్ బుక్ సమర్పించాల్సిన అవసరం లేదని, రుణాలు వెబ్ ల్యాండ్ లోన్ చార్జ్ మాడ్యూల్ ద్వారా నేరుగా మంజూరవుతాయని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. రుణాల పంపిణీ సమయంలో ఈ కేవైసి, ఫింగర్ ప్రింట్‌తో ధ్రువీకరణ జరుగుతుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు పట్టిదారు పాస్ పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు, సర్పంచ్లు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





# భీమవరం, తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో సదస్సు

భీమవరం )మార్చి 11 : ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విజ్ఞాన వేదిక సేవా సంస్థ అల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో భీమవరం, తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ తాసిల్దార్ నాగార్జున మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులైన బీడీ, సిగరెట్, చుట్ట లతో ధూమపానం చేసే వారికి గుండె, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులు సంక్రమించి అనారోగ్యం పాలవుతారని, ప్రజల్లో అవగాహన పెరిగి కొంతవరకు ధూమపానం అరికట్టినప్పటికీ, పొగాకు ఉత్పత్తులతో తయారైన ఖైని, గుట్కాల వాడకం విపరీతంగా పెరిగిందని, దీనివల్ల క్యాన్సర్ బాధితుల సంఖ్య పెరిగి, ప్రాణాంతకమై అనేక కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని, వీటి వినియోగాన్ని ప్రజలు అవగాహన పెంపొందించుకుని నిషేధించవలసిన బాధ్యత అందరి మీద ఉందని అన్నారు. నిర్వాహకులు అల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల ద్వారా సంక్రమించే క్యాన్సర్, గుండె, ఊపిరితిత్తుల వ్యాధులు నయం చేసుకోవడం సామాన్యులు వల్ల కాదని, ముందస్తు చర్యగా ప్రతి ఒక్కరూ ధూమపానాన్ని పూర్తిగా అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వా.ఖ. చాన్ భాషా, ఇందుకూరి శివాజీ వర్మ, +.



జయరాజు, వా.వెంకటేశ్వరరావు,ని.ఐ. రీజనాల్డ్వా. విజయవర్మ, కోటిపల్లి రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా చిల్లచెట్లు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 11:
మండలంలోని రామన్నపేట పంచాయతీ తహసీల్దార్ ఆఫీస్ వెనకాల బాపయ్య నగర్‌లో రోడ్డు అంచున చిల్లచెట్లు పెరిగి ప్రజలకు ఇబ్బందికరంగా ఉండి ప్రమాదకరంగా మారాయి. ఈ రోడ్డున స్కూలుకు వెళ్లే పిల్లలు, వృద్ధులు, ప్రజలు నిత్యం నడుస్తూ ఉంటారు. రాత్రి వేళల్లో బైకుల మీద వెళ్తుంటే కళ్ళల్లో కూడా చెట్లు కొంతమందికి తగలటం జరుగుతుంది. కావున ఈ సమస్యను సంబంధిత పంచాయతీ అధికారులు త్వరగా పరిష్కరించవలసిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం కరపత్రం ఆవిష్కరణ



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 11: ఈనెల 24న రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల, ఖమ్మం రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ నందమూరి బసవ తారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్, ఇనిస్టిట్యూట్ సహకారంతో చీరాల రోటరీక్లబ్ కమ్యూనిటీ హాలులో నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం కరప్రాన్ని బుధవారం రోటరీ కమ్యూనిటీ హాల్ నందు చీరాల రోటరీ ప్రైనిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ జాలాది కృష్ణమూర్తి మాట్లాడుతూ 24వ తేదీ మంగళవారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4 వరకు ఈ శిబిరం నిర్వహించనున్నామని, 6గురు డాక్టర్లు, 12మంది స్టాఫ్ విచ్చేసి 200 మందికి ఉచితంగా అవసరమయిన వైద్య పరీక్షలు చేస్తారని, కోటి రూపాయలు విలువ గల పరికరాలు ఈ శిబిరంలో ఉపయోగించనున్నారని, చీరాల ప్రాంత ప్రజలు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవలసిందిగా కోరారు. ఈనెల 22వ తేదీ లోపల 93464 66811, 96524 40798, 94410 36958 సెల్ నెంబర్లకి ఫోన్ చేసి పేరు రిజిస్టర్ చేయించుకోవలసిందిగా తెలిపారు. కార్యక్రమంలో జాలాది కృష్ణమూర్తి, తిరుమలశెట్టి లక్ష్మీప్రతాప్, పోలుదాసు రామకృష్ణ, డాక్టర్ బాబూరావు, వలివేటి మురళీకృష్ణ, డి.వి. సురేష్, గుర్రం రాఘవరావు, జి.వై. ప్రసాద్, గుద్దంటి రమేష్, శివాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఆరు లక్షలకు పైగా పశువులకు వ్యాక్సిన్ సరఫరా




రాయల్ జర్నలిజం ( ఒంగోలు) మార్చి 11 :ఈనెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 15వ తేదీ వరకు పశువులకు గాలికుంటు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి స్పష్టం చేశారు. దీనికి సంబంధించిన పోస్టరును బుధవారం ప్రకాశం భవనములోని తన చాంబర్లో ఆమె ఆవిష్కరించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆరు లక్షలకుపైగా పశువులకు ఈ వ్యాక్సిన్ వేస్తారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో కూటమి ఎంపీల ఆత్మీయ కలయిక




రాయల్ జర్నలిజం (నెల్లూరు) మార్చి 11 : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్న మంత్రి నారా లోకేష్, ఎంపీ విపిఆర్ ఢిల్లీ పర్యటనలో ఉన్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కూటమి ఎంపీల ఆత్మీయ సమావేశంలో సందడి చేశారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు తన నివాసంలో బుధవారం మధ్యాహ్నం ఇచ్చిన విందుకు మంత్రి నారా లోకేష్ హాజరవగా.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఇతర ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ ఎంపీలందరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. మంత్రి నారా లోకేష్ తో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు.

రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# శభాష్ ఆటో డ్రైవరన్నా.. రూ.30 లక్షల విలువైన బంగారం సేఫ్, ఎస్పీ అభినందనలు

అమరావతి :ప్రకాశం జిల్లా ఒంగోలులో ఓ ఆటో డ్రైవర్ నిజాయితీని చాటుకున్నారు. ఓ ప్రయాణికుడు ఆటోలో మర్చిపోయిన బంగారం ఉన్న బ్యాగును నిజాయితీగా అప్పగించి ప్రశంసలు అందుకున్నారు. విజయవాడకు చెందిన వ్యక్తి ఒంగోలు వచ్చారు.. ఓ ఆటోలో ప్రయాణించి దిగిపోయారు. అయితే బంగారం ఉన్నబ్యాగును ఆటోలో మర్చిపోయారు.. తీరా ఆటో దిగిన తర్వాత గుర్తొచ్చింది. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఈలోపు ఆటో డ్రైవర్ బ్యాగును గుర్తించి పోలీసులకు అప్పగించారు.ఓ ఆటోడ్రైవర్ నిజాయితీని చాటుకున్నారు.. ప్రయాణికులు ఆటోలో మర్చిపోయిన బంగారాన్ని తిరిగి అప్పగించారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో ఈ ఘటన జరగ్గా.. ఆటో డ్రైవర్‌ను జిల్లా ఎస్పీ ప్రశంసించారు. విజయవాడకు చెందిన సుబ్బారావు కుటుంబంతో కలిసి ఒంగోలు వచ్చారు. ఓ ఆటోలో ఎక్కి ఓ చోట దిగారు.. అయితే వీరు బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగును హడావిడిలో ఆటోలోనే మర్చిపోయారు. వెంటనే బాధితుడు సుబ్బారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి ఆటో డ్రైవర్ వివరాలు సేకరించే పనిలో ఉన్నారు.పోలీసులు వివరాలు తెలుసుకునేలోపు.. ఆటోలో బంగారం ఉన్న బ్యాగును డ్రైవర్ నాగేశ్వరరావు గుర్తించారు. తన ఆటోలో దిగివెళ్లిన వారి బ్యాగు కావొచ్చని భావించారు.. ఆ చుట్టుపక్కల వారి కోసం వెతికినా ఆచూకీ తెలియలేదు. నేరుగా వన్ టౌన్ పోలీసుస్టేషన్‌కు వెళ్లిన నాగేశ్వరరావు అక్కడ బంగారం ఉన్న బ్యాగును అందజేశారు. వెంటనే పోలీసులు బ్యాగ్ పోగొట్టుకున్న సుబ్బారావుకు సమాచారం ఇచ్చి పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు.. ఆభరణాలు ఉన్నాయని తేలిన తర్వాత బ్యాగును అప్పగించారు. ఆటో డ్రైవర్ నిజాయితీని అందరూ ప్రశంసించారు. ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆటో డ్రైవర్ నాగేశ్వరరావును జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించారు. మరో ఆటోడ్రైవర్ ఖలీల్ కూడా ప్రయాణికులు ఆటోలో మర్చిపోయిన బంగారాన్ని అప్పగించగా.. ఆయన్ను కూడా అభినందించారు.మరోవైపు ప్రకాశం జిల్లాలో ఆటోలకు పోలీస్ డిజిటలైజేషన్‌లో భాగంగా ట్రాఫిక్ డిజిటల్ నంబర్లతో స్టిక్కర్ల విధానాన్ని తీసుకొచ్చారు. ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఈ స్టిక్కర్లను ఆవిష్కరించారు. ప్రయాణికులు ఆటోలకి సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకునేలా.. సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరడానికి భరోసా కల్పించేందుకు ఈ డిజిటల్ నంబర్లు కేటాయించారు. ఒంగోలులో నడిచే ఆటోలకు ప్రత్యేకంగా డిజిటలైజేషన్ నంబర్ ఉన్న స్టిక్కర్లు అమర్చే ప్రక్రియను ప్రారంభించారు. ఈ విధానం ద్వారా ఆటోలను సులభంగా గుర్తించడం, ట్రాఫిక్ నియంత్రణ, అలాగే ప్రజలకు మరింత భద్రత కల్పించే దిశగా పోలీసుశాఖ ఈ చర్యలు చేపట్టింది. ఈ స్టిక్కర్ల ద్వారా ప్రతి ఆటోకు ప్రత్యేక గుర్తింపు ఉండడంతో అవసరమైన సందర్భాల్లో పోలీసులు వేగంగా సమాచారాన్ని గుర్తించే అవకాశం ఉంటుంది.ప్రయాణికులు కూడా ఆటో వివరాలను సులభంగా గుర్తించగలిగే విధంగా ఉపయోగపడుతుంది. డ్రైవర్‌కు సంబంధించిన వివరాలతో ా4 సైజ్ Display Board QR జశీఎవతో కూడిన రెండు స్టిక్కర్లు ఇస్తారు. ఈ స్టిక్కర్లు తీసుకోవడానికి ఆటో డ్రైవర్లు, యజమానులు పూర్తి వివరాలతో పాటు తమ ఆధార్ కార్డులను, డ్రైవింగ్ లైసెన్స్‌ను, పాస్ పోర్ట్ సైజు ఫోటోలను ట్రాఫిక్ పోలీసు వారికి సమర్పించాలి. ఆ వివరాలను పోలీసులు తమ దగ్గర ఉన్న ప్రత్యేకమైన వెబ్‌సైట్‌లో పొందుపరుసతారు. ఆ వివరాలతో ఒక ు= జశీఎవ ను రూపొందించి ప్రత్యేకమైన డిజిటల్ నెంబర్ కలిగిన స్టిక్కర్‌ను ఆటోల డ్రైవర్లు/ఓనర్లలకు అందిస్తారు.

## కసాపురం ఆంజనేయస్వామి గర్భగుడి కూల్చివేత.. వైరల్ వీడియోపై ఫ్యాక్ట్ చెక్ టీమ్ క్లారిటీ



అమరావతి :అనంతపురం జిల్లాలో ఆలయం కూల్చివేత అంశంపై ఏపీ ఫ్యాక్ట్ చెక్ టీమ్ క్లారిటీ ఇచ్చింది. అనంతపురం జిల్లా కసాపురం ఆంజనేయ స్వామి ఆలయం కూల్చివేతపై తప్పుడు ప్రచారం జరుగుతోందని వివరించారు. ఆలయం పునర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి.. ఆ వీడియోను తప్పుదోవ పట్టించేలా సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఆలయానికి సంబంధించి జరుగుతున్న పనులపై వివరణ ఇచ్చారు.అనంతపురం జిల్లా కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి గర్భగుడి కూల్చివేత అంశం చర్చనీయాంశమైంది. జేసీబీ సాయంతో ఆలయాన్ని కూల్చివేస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఏపీ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ కొందరు వీడియోలను పోస్ట్ చేశారు. ఆలయ అభివృద్ధికి కోసం చేపడుతున్న పనుల్లో భాగంగా కూల్చివేతలు చేపట్టారని తేలింది. తాజాగా కసాపురం ఆంజనేయ స్వామివారి ఆలయం కూల్చివేత అంశంపై ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్ట్ చెక్ టీమ్ కూడా స్పందించింది. కొంతమంది తప్పుదోవ పట్టించేలా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. అసలు ఏం జరిగిందో చెబుతూ క్లారిటీ ఇచ్చింది.సోషల్ మీడియా వేదికగా ఆంధ్రప్రదేశ్‌లో హిందూ దేవాలయాల విధ్వంసం జరుగుతున్నట్లుగా తప్పుడు ప్రచారం జరుగుతోందని.. ఇందులో ఎలాంటి నిజం లేదని ఫ్యాక్ట్ చెక్ టీమ్ తెలిపింది. అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం కసాపురంలో ఉన్న శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారి దేవాలయ పునర్ నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ పనులు చేస్తున్న సమయంలో తీసిన వీడియోలతో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారన్నారు. వాస్తవానికి దేవాలయ గర్భాలయం, విమానగోపురం, అర్ధ మండపం సహా పలు పనుల్ని డిపార్ట్మెంట్ ప్లాన్, ఎస్టిమేషన్ ప్రకారం దాతల సాయంతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు.రాయచూర్‌కు చెందిన ఎస్ రాజేంద్రారెడ్డి, హైదరాబాద్‌కు చెందిన చల్లా అంజనీ ప్రసాద్ వారి సొంత ఖర్చుతో నిర్మాణం చేస్తున్నారని ఫ్యాక్ట్ చెక్ టీమ్ తెలిపింది. రాతి నిర్మాణపు పనులు 60% పూర్తి అయ్యాయని.. దేవస్థానం వైదిక కమిటి సభ్యుల తీర్మానం, టీటీడీ పాంచరాత్ర ఆగమ సలహాదారులు లిఖిత పూర్వక సూచనల మేరకు దేవాదాయ శాఖ కమీషనర్ వారికి నివేదిక రూపంలో తెలియపరిచారన్నారు. గత నెల 28న ఉదయం శాస్త్రోక్తంగా స్థానిక ఎమ్మెల్యే, కసాపురానికి చెందిన స్థానికులు, డిపార్ట్మెంట్ ఇంజనీర్లు, డిప్యూటీ స్థపతి, రెవెన్యూ, పోలీస్ వారి సమక్షంలో బాలాలయం ఏర్పాటు చేశారన్నారు. అదే రోజు మధ్యాహ్నం అధికారుల సమక్షంలో పంచనామా పూర్తి చేసి.. పాత ఆలయాన్ని తొలగించారు. ఈ ఏడాది జూన్ 27న ఉత్తరాయణ పుణ్య కాలంలో నూతన దేవాలయ పునః ప్రతిష్ట చేసేందుకు ఆగమ సలహాదారులు, వైదిక సభ్యులు నిర్ణయించారని తెలిపారు. వాస్తవాలు ఇలా ఉండగా.. తప్పుడు ప్రచారం చేయడం, సున్నితమైన మతపరమైన అంశాలలో ఆవేశకావేశాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం చట్టరీత్యా నేరం అని హెచ్చరించారు.మంత్రి లోకేష్ కూడా ఈ అంశంపై స్పందించారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాల విధ్వంసం జరుగుతున్నట్లు కొంతమంది చేస్తున్న ప్రచారంలో నిజం లేదన్నారు. రాష్ట్రంలో ప్రజల మధ్య కులం, మతం, ప్రాంతం పేరుతో అలజడి రేపేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయ పునర్ నిర్మాణం సందర్భంగా తీసిన వీడియోలతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ ప్రచారం చేస్తున్న వారు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. విజ్ఞులైన రాష్ట్ర ప్రజలు నిజానిజాలు తెలుసుకోవాలని కోరారు.

## అంగన్‌వాడీల జీతాల పెంపు.. మంత్రి సంధ్యారాణితో చర్చలు.. ఉగాదికి డెడ్‌లైన్

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలతో చర్చలు జరిపింది. మంత్రి సంధ్యారాణితో సమావేశం అయ్యారు.. ప్రధానంగా జీతాలు పెంపుపై అంగన్‌వాడీలు డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం జీతాల పెంపుపై నిర్ణయం తీసుకోవడానికి కొంత సమయం కావాలని కోరుతోంది. ఇప్పటికే 10 డిమాండ్లలో 9 నెరవేర్చామని మంత్రి సంధ్యారాణి అంటున్నారు. అంగన్‌వాడీలు మాత్రం ఉగాదిలోపు జీతాల పెంపుపై ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో అంగన్‌వాడీల సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, అధికారులు సమావేశమయ్యారు. కొంతకాలంగా అంగన్‌వాడీ కార్కయకర్తలు, ఆయాలు జీతాలు పెంచడంతో పాటుగా కొన్ని డిమాండ్లు తెరపైకి తీసుకొచ్చారు. ఇటీవల విజయవాడలో ధర్నాలు, ఆందోళనలు చేశారు. ఈ క్రమంలో మంత్రి సంధ్యారాణి వారితో డిమాండ్లపై చర్చించారు. అంగన్‌వాడీలకు జీతాలు పెంచే విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని.. కాకపోతే కొంత సమయం కావాలని మంత్రి అంగన్‌వాడీలను కోరారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా పరిస్థితిని అర్థం చేసుకోవాలన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు అంగన్‌వాడీల సమస్యల పరిష్కారించేందుకు సానుకూలంగా ఉన్నారన్నారు మంత్రి సంధ్యారాణి. జీతాలు పెంచాలనే ఆలోచన ఉందని.. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది అన్నారు. అందుకే కొంత సమయం కావాలని కోరుతున్నామన్నారు. ఏపీ ప్రభుత్వం ముందు అంగన్‌వాడీలు ఉంచిన పది డిమాండ్లలో తొమ్మిది ఇప్పటికే నెరవేర్చిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లు అంగన్‌వాడీల సమస్యలను అసలు పట్టించుకోలేదని.. ఆందోళనలు చేసినందుకు అక్రమ కేసులు బనాయించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కేసులన్నీ చట్టపరంగా తొలగించేలా చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు మంత్రి.అయితే ఉగాదిలోపు వేతనాల పెంపుపై ప్రకటన చేయాలని అంగన్‌వాడీలు కోరారు.. ఎప్పుడు పెంచుతారో కూడా చెప్పాలని అడిగారు. తమ డిమాండ్లలో కొన్నిటిపై మంత్రి సానుకూలంగా స్పందించారని.. అయితే వేతనాల పెంపుపై ఏపీ ప్రభుత్వం ఉగాదిలోపు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉగాది తర్వాత



దశల వారీగా ఆందోళనలకు దిగుతామని అంగన్‌వాడీలు హెచ్చరించారు. ఏపీలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు కొంతకాలంగా నిరసనలు చేస్తున్నారు.. వేతనాలు పెంపుతో పాటుగా పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. అయితే ప్రధానంగా వారు జీతాలు పెంచాలని కోరుతున్నారు. జీతాల పెంపు అంశంపై నిర్ణయం తీసుకునేందుకు కొంత సమయం కావాలని ప్రభుత్వం అంటుంటే.. ఉగాదిలోపు జీతాల పెంపుపై ప్రకటన చేయాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేస్తున్నారు. మరి ప్రభుత్వం ఏం నిర్ణయం తీసుకుంటుందనేది చూడాలి.

## ఆర్టీసీ బస్సులో లగేజీ మర్చిపోయారా.. నో టెన్షన్, ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు..



అమరావతి : ఏపీలో ఆర్టీసీ ప్రయాణికుల కోసం సరికొత్త విధానాన్ని అమలు చేస్తోంది. బస్సుల్లో పొరపాటున లగేజి మర్చిపోతే తిరిగి అప్పగించేందుకు లాస్ట్ ప్రాపర్టీ హ్యాండోవర్ విధానాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలలో అమలవుతోంది. ప్రయాణికుల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసింది.. ఒకవేళ లగేజీ మర్చిపోతే వెంటనే ఆ నంబర్లను సంప్రదించాలని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు. ఆర్టీసీ లాస్ట్ ప్రాపర్టీ హ్యాండోవర్ విధానానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సమయంలో కొందరు హడావిడిగా బస్సు దిగి వెళ్లిపోతుంటారు. వాటిలో విలువైన వస్తువులు, డాక్యుమెంట్లు వంటివి కూడా ఉంటాయి. కొన్ని సందర్భాల్లో మర్చిపోయిన వస్తువులు తిరిగి అప్పగిస్తుంటారు.. కొన్నిసార్లు మాత్రం వాటిపై ఆశలు వదిలేసుకోవాల్సిందే. ఇకపై ప్రయాణికులకు ఆందోళన అవసరం లేదంటోంది ఆర్టీసీ. ప్రయాణికులు మర్చిపోయిన వాటిని భద్రంగా తిరిగి అప్పగించేందుకు ఏపీఎస్‌ఆర్టీసీ లాస్ట్ ప్రాపర్టీ హ్యాండోవర్ విధానాన్ని అమలు చేస్తోంది. ఒకవేళ బస్సులో పొరపాటున లగేజీ మర్చిపోతే ఈజీగా తిరిగి పొందేలా ఈ విధానాన్ని తీసుకొచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది ఆర్టీసీ బస్సుల్లో పోగొట్టుకున్న వస్తువుల్ని తిరిగిపొందారు.ఒకవేళ ఎవరైనా హడావిడిలో ఆర్టీసీ బస్సులో లగేజీ మర్చిపోయి దిగిపోతే.. వెంటనే 0866-2670005 కానీ 149 ఆర్టీసీ హెల్ప్ డెస్క్ టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలని సూచిస్తున్నారు. ఈ హెల్ప్ డెస్క్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. ఏ బస్సులో ప్రయాణించారు, ఎక్కడ దిగిపోయారు, ఏ డిపో బస్సు, ఏం లగేజి మర్చిపోయాము, టికెట్‌పై ఉండే డ్రైవర్, కండక్టర్ వివరాలు తెలియజేయాల్సి ఉంటుంది. వెంటనే హెల్ప్ డెస్క్ నుంచి సదరు డిపో అధికారులకు సమాచారం అందిస్తారు. ప్రయాణికుడి వివరాలను నిర్ధారించుకుని వస్తువుల్ని తిరిగి వారికి జాగ్రత్తగా అప్పగిస్తారు. ఒకవేళ టికెట్ లేకపోతే డిపోకు వెళ్లి సమాచారం అందించాలి.. అక్కడ తగిన ఆధారాలు చూపిస్తే లగేజిని తిరిగి అప్పగిస్తారు. ఒకవేళ తెలంగాణ ఆర్టీసీ బస్సు అయితే కనుక “040-69440000”కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి.ఇలా ప్రతి రోజూ చాలామంది ఆర్టీసీ బస్సుల్లో వారి వస్తువుల్ని మర్చిపోయి దిగిపోతుంటారు. వారందరికి లాస్ట్ ప్రాపర్టీ హ్యాండోవర్ విధానంతో ఊరట దక్కింది. అంతేకాదు ఆర్టీసీ సిబ్బంది కూడా ప్రయాణికులు మర్చిపోయిన వస్తువుల్ని జాగ్రత్తగా తీసుకెళ్లి డిపోల్లో అప్పగిస్తున్నారు. ఇటీవల కాలంలో కొందరు ప్రయాణికులు బంగారం ఉన్న బ్యాగ్‌లను, పర్సుల్ని బస్సుల్లో మర్చిపోయి దిగిపోతున్నారు.. డిపోనకు వెళ్లాక ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు గమనించి వాటిని తీసుకొచ్చి డిపోలో అందజేస్తున్నారు. ఆ వస్తువుల్ని పోగొట్టుకున్న వారి వివరాలు సేకరించి జాగ్రత్తగా వారికి అప్పగిస్తున్నారు. అలాగే ప్రయాణికులు కూడా లగేజీ విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆర్టీసీ సూచిస్తోంది.

## కాకినాడ జిల్లాలోకి పెద్దపులి ఎంట్రీ.. ప్రజలకు అటవీశాఖ అధికారుల అలర్ట్

అమరావతి :మరోసారి పెద్దపులి టెన్షన్ వెంటాడుతోంది.. పులి ఇవాళ కాకినాడ జిల్లాలోకి ప్రవేశించినట్లు అధికారులు గుర్తించారు. పులి కదలికల్ని ఎప్పటికప్పుడు గమనిస్తూనే.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం ప్రత్తిపాడు సమీపంలో ఉన్న పెద్దపులి పయనం ఎటు వైపు ఉంటుందనేది అంచనా వేయలేకపోతున్నారు. అనకాపల్లి వైపు వెళ్లే అవకాశాలు కూడా ఉన్నాయంటున్నారు. పులిని ఈసారి మత్తు మందుతో కాకుండా బోనులో బంధించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు.ఏపీలోని గోదావరి తీర ప్రాంతాన్ని పెద్దపులి టెన్షన్ వెంటాడుతోంది. మొన్నటి వరకు పోలవరం జిల్లాలో సంచరించిన పులి కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం దారపల్లి అటవీ ప్రాంతం పరిసరాల్లో ఉన్నట్లు అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఈ పులి ఎటువైపు వెళుతుందనే టెన్షన్ అందరిలో మొదలైంది. పులి పయనం ప్రత్తిపాడు, శంకవరం వైపా.. అనకాపల్లి జిల్లా వైపు ఉంటుందా అనేది చూడాలి. పెద్దపులి సంచారంపై స్పెషల్ టీమ్స్ నిఘా పెంచారు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. పులి సంచారంతో స్థానికులు ఆందోళనలో ఉన్నారు.ఫిబ్రవరిలో పెద్దపులి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజల్ని వణికించింది.. అటవీశాఖ అధికారులు చాకచక్యంగా పట్టుకుని విశాఖపట్నం జూకు తరలించారు. కొద్ది రోజుల తర్వాత పులిని తీసుకెళ్లి పాపికొండలు వైపు అటవీ ప్రాంతంలో వదిలేశారు. ఆ తర్వాత మరికొన్ని రోజుల తర్వాత మళ్లీ పోలవరం జిల్లాలో ప్రత్యక్షమైంది. కొద్దిరోజులుగా పెద్దపులి పశువుల ప్రాణాలు తీస్తోంది. ఇటీవల జనావాసాల్లోకి వచ్చిన పెద్దపులి.. పొలంలో ఉన్న ఆవును, దాని దూడను చంపేసింది. అక్కడి నుంచి కంబాలపల్లి కొండల్లోకి వెళ్లినట్లు అధికారులు గుర్తించారు. మళ్లీ రాత్రి వేళలో పొలంలో చంపిన పశువుల్ని తినడానికి వచ్చింది. ఆ సమీప ప్రాంతంలో అటవీశాఖ అధికారలు పెద్దపులి పాదముద్రల్ని గుర్తించారు. ఇప్పుడు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలో సంచరిస్తున్నట్లు చెబుతున్నారు.మరోసారి పులి సంచరిస్తుండటంతో అటవీశాఖ అధికారులు రంగంలోకి దిగారు. కాకినాడ, తూర్పుగోదావరి, పోలవరం జిల్లా ధికారులు కలిసి పులిని బంధించే





పనిలో ఉన్నారు. వీరికి తోడు శ్రీశైలం - నాగార్జునసాగర్ టైగర్ ప్రాజెక్టుకు చెందిన స్పెషల్ టీమ్ కూడా రంగంలోకి దిగింది. పులి కదలికల్ని ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. అవసరమైనప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు. ఈసారి పెద్దపులిని బోనులో బంధించే ప్రయత్నాల్లో ఉన్నారు అధికారులు. పులి సంచారంతో జనాలు వణికిపోతున్నారు.. పొలాల వైపు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. పెద్దపులిని త్వరగా పట్టుకోవాలని కోరుతున్నారు. మొత్తం మీద మరోసారి గోదావరి ప్రాంత ప్రజల్ని పెద్దపులి భయం వెంటాడుతోంది.

# తెలంగాణకు పూర్తికాలపు డీజీపీ.. రేసులో సీవీ ఆనంద్, మరో ఇద్దరు మహిళా ఐపీఎస్‌లు..!



హైదరాబాద్: తెలంగాణకు పూర్తిస్థాయి డీజీపీ ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నేడు ఢిల్లీలో యూపీఎస్సీ కమిటీ సమావేశమై.. రాష్ట్రం పంపిన ఐదుగురు ఐపీఎస్‌ల నుంచి ముగ్గురి పేర్లను ఖరారు చేయనుంది. సీనియారిటీలో సీవీ ఆనంద్ ముందుండగా.. మహిళా అధికారికి అవకాశం ఇవ్వాలనుకుంటే శిఖాగోయల్, సౌమ్యా మిశ్రాల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. యూపీఎస్సీ పంపే ముగ్గురి జాబితా నుంచి ప్రభుత్వం ఒకరిని ఎంపిక చేస్తుంది.తెలంగాణకు ఇప్పటి వరకు పూర్తికాలపు డీజీపీ లేరు. ప్రస్తుతం శివధర్ రెడ్డి ఇంఛార్జ్ డీజీపీగానే కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి పూర్తికాలపు డీజీపీ ఎంపిక ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. యూపీఎస్సీ నేతృత్వంలోని కమిటీ ముగ్గురు అర్హత కలిగిన సీనియర్ ఐపీఎస్‌ల జాబితాను ఖరారు చేసేందుకు నేడు సమావేశం కానుంది. యూపీఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన జరిగే ఈ భేటీకి కేంద్ర హోంశాఖ కార్యదర్శి, కేంద్ర సాయుధ పోలీస్ బలగాల హెడ్, రాష్ట్రం నుంచి సీఎస్ రామకృష్ణారావు సభ్యుల హోదాలో అటెండ్ కానున్నారు. తెలంగాణకు పూర్తికాలపు డీజీపీ లేకపోటవంతో డీజీపీ ఎంపికకు తుది జాబితాను యూపీఎస్సీకి పంపించాలని సుప్రీంకోర్టు గత నెల 5న రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈ క్రమంలోనే గత నెల 23న రేవంత్ సర్కార్ అర్హుల జాబితాను పంపించింది. ఈ జాబితా ఐదుగురి పేర్లతో ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుత డీజీపీ శివధర్‌రెడ్డితో పాటు, 1991 బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్ , 1994 బ్యాచ్‌కు చెందిన వినాయక్ ప్రభాకర్‌ఆప్టే, శిఖాగోయెల్, సౌమ్యమిశ్రా తెలంగాణ క్యాడర్‌లో డీజీపీ హోదా కలిగిన ఐపీఎస్‌లుగా ఉన్నారు. వీరి పేర్లను యూపీఎస్సీకి పంపించినట్లు సమాచారం. నేటి యూపీఎస్సీ కమిటీ భేటీలో వీరిలో ముగ్గురి పేర్లను ఖరారు చేయనున్నట్లు తెలిసిందే. సీనియారిటీ, మెరిట్ ఆధారంగా ఎంపికయ్యే వారి జాబితాను యూపీఎస్సీ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించనుండగా.. వారిలో నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఒకరిని డీజీపీగా ఎంపిక చేయనుంది.ప్రస్తుతం హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న సీవీ ఆనంద్ అందరికంటే సీనియర్. ఆ తర్వాత 1994 బ్యాచ్‌కు చెందిన ప్రస్తుత ఇన్‌చార్జి డీజీపీ శివధర్ రెడ్డి, టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్‌గా పనిచేస్తున్న శిఖా గోయల్, జైళ్లశాఖ డీజీగా పనిచేస్తున్న సౌమ్యా మిశ్రా, కేంద్ర సర్వీస్‌లో ఇంటెలిజెన్స్ బ్యూరో స్పెషల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న వినాయక్ ప్రభాకర్ ఆప్టే ఉన్నారు. సీనియర్ ఐపీఎస్ అయిన సీవీ ఆనంద్ వైపు రేవంత్ ప్రభుత్వం మొగ్గు చూపుతుందా..? లేదంటే మహిళకు ఆ పోస్టు ఇస్తారా అనేది చర్చనీయాంశంగా మారింది.మహిళకు ఛాన్స్ ఇవ్వాలనుకుంటే శిఖాగోయల్, సౌమ్యా మిశ్రాలలో ఒకరికి అవకాశం దక్కనుంది. రాష్ట్రానికి మహిళా అధికారి ఎవరూ డీజీపీ కాలేదని.. తనకు ఆ అవకాశం ఇవ్వాలని శిఖా గోయల్ కోరుతున్నట్లు తెలిసింది. పూర్తిస్థాయి డీజీపీగా నియమితులయ్యే వారు కనీసం రెండేళ్లపాటు ఆ పదవిలో కొనసాగనుండటంతో పోలీస్ బాస్ పోస్టుకు ప్రాధాన్యత ఏర్పడింది.

# 'తెలంగాణలో నక్షా లేని 373 గ్రామాల్లో త్వరలోనే రీ-సర్వే': మంత్రి పొంగులేటి



హైదరాబాద్: 2026-27 బడ్జెట్ ప్రతిపాదనలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి సమీక్షించారు. నక్షా మ్యాప్‌లు లేని 373 గ్రామాల్లో అత్యాధునిక రోవర్లతో రీ-సర్వే చేపట్టాలని, రెవెన్యూ సేవల కోసం ప్రత్యేక పోర్టల్ రూపొందించాలని నిర్ణయించారు. మూడేళ్లలో అన్ని గ్రామ పంచాయతీలకు శాశ్వత భవనాలు నిర్మించనున్నారు. అలాగే అంగన్‌వాడీల ఆధునీకరణ, స్కిల్స్ యూనివర్సిటీతో ఉపాధి కోర్సుల అనుసంధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు.తెలంగాణలో నక్షా మ్యాప్ లేని 373 గ్రామాలు గుర్తించామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు త్వరలోనే ఆయా గ్రామాల్లో రీ-సర్వే చేపట్టబోతున్నామన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకురానున్నట్లు చెప్పారు. అందుకు ప్రత్యేక పోర్టల్‌ను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఉపాధి-శిక్షణ, పంచాయతీరాజ్, పర్యాటక, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖలు పంపిన బడ్జెట్ ప్రతిపాదనలపై మంగళవారం (మార్చి 10) సెక్రటేరియట్‌లో ఆర్థిక మంత్రి, డిప్యూటీ సీఎం భట్టి సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టితో భేటీ అయిన పొంగులేటి భూముల రీ-సర్వే కోసం అత్యాధునిక రోవర్ల కొనుగోలుకు 2026-27 బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరారు. భూముల సర్వేకు ప్రస్తుతం మండలానికొకటి చొప్పున 460 రోవర్లను కొనుగోలు చేశామని చెప్పారు. మరో 400 రోవర్ల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు.ఇక తెలంగాణలోని అన్ని గ్రామ పంచాయతీలకు రానున్న మూడేళ్లలో శాశ్వత భవనాలు నిర్మించేందుకు సర్కార్ సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క వెల్లడించారు. పంచాయతీరాజ్‌శాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తే.. నిధులు కేటాయిస్తామన్నారు. స్థలాలు అందుబాటులో ఉన్నచోట ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాలను కలిపి నిర్మించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని దాంతో పాటుగా నాణ్యమైన బోధనా పద్ధతులతో చిన్నారులకు విద్యను అందించాలన్నారు. పట్టణాల్లో రహదారులపైన కొంతమంది చంటి బిడ్డలను పెట్టుకొని యాచక వృత్తి కొనసాగిస్తున్నారని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క గుర్తు చేశారు. అటువంటి చిన్నారులను శిశు విహార్‌కు పంపి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. శిశు విహార్‌లో ఆధునిక కిచెన్లు నిర్మించాలన్నారు.దీంతో పాటుగా.. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులను నిర్వహించాలని ఉపాధి శిక్షణ శాఖను డిప్యూటీ సీఎం భట్టి ఆదేశించారు. కోర్సుల విషయంలో గ్లోబల్ సమ్మిట్‌లో ఎంవోయూలు కుదుర్చుకున్న కంపెనీలను సంప్రదించాలన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ పాలసీకి అనుగుణంగా రాష్ట్రానికి రానున్న పరిశ్రమలనూ దృష్టిలో పెట్టుకుని కొత్త కోర్సులు ప్రవేశపెట్టాలన్నారు. ఈ సెంటర్లను స్కిల్స్ యూనివర్సిటీతో అనుసంధానం చేసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ భేటీలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, గడ్డం వివేక్, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే.. తుది దశకు పనులు, జూన్ నాటికి అందుబాటులోకి



హైదరాబాద్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లను అనుసంధానిస్తూ ఖమ్మం-దేవరపల్లి మధ్య నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే జూన్ నాటికి అందుబాటులోకి రానుంది. 162 కిలోమీటర్ల పొడవైన ఈ హైటెక్ రహదారి పనులు 90 శాతం పూర్తయ్యాయి. ఆధునిక సాంకేతికతతో రూపొందుతున్న ఈ ఎక్స్‌ప్రెస్ వే ద్వారా హైదరాబాద్ - విశాఖ మధ్య ప్రయాణ సమయం, దూరం గణనీయంగా తగ్గి రవాణా, వాణిజ్య రంగాలు బలోపేతం కానున్నాయి.తెలంగాణ-ఏపీ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే అందుబాటులోకి రానుంది. ఖమ్మం నుంచి ఏపీలోని దేవరపల్లి వరకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడార్ రెండు తెలుగు రాష్ట్రాల రవాణా ముఖచిత్రాన్ని మార్చబోతోంది. సుమారు 4,451.87 కోట్ల అంచనా వ్యయంతో, 162.4 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ఈ హైటెక్ రహదారి పనులు ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నాయి. తెలంగాణలో మొట్టమొదటి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేగా రికార్డు సృష్టించనున్న ఈ రహదారి.. ఈ ఏడాది జూన్ నాటికి వాహనదారులకు అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది.కేంద్ర ప్రభుత్వం భారత్ మాల పరియోజన పథకంలో భాగంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాజెక్టును పర్యవేక్షిస్తోంది. 2017లో ప్రతిపాదనలు సిద్ధం కాగా.. 2018లో కేంద్ర ప్రభుత్వం దీనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రహదారి అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే ప్రయాణికులకు దూరం, ప్రయాణ సమయం భారీగా తగ్గనుంది. ప్రస్తుతం సూర్యాపేట, విజయవాడ మీదుగా విశాఖకు వెళ్లాలంటే 676 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి ఉంది. కానీ, ఈ కొత్త కారిడార్ ద్వారా 80 కి.మీ ఆదా కావటమే కాకుండా ట్రాఫిక్ సమస్యలు లేకుండా వేగంగా గమ్యాన్ని చేరుకోవచ్చు.ప్రస్తుతానికి గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడార్ యాక్సెస్ కంట్రోల్ కలిగిన నాలుగు లైన్ల రహదారి. అయితే భవిష్యత్తు అవసరాల దృష్ట్యా దీనిని ఆరు లైన్లుగా విస్తరించుకునేలా డిజైన్ చేశారు. ఈ రహదారికి బారికేడింగ్ ఉండటం వల్ల ఇతర వాహనాలు మధ్యలో వచ్చే అవకాశం ఉండదు. ప్రతి 18 కిలోమీటర్లకు ఒక ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, ప్రతి 5 కిలోమీటర్లకు అత్యవసర మీడియన్ ఓపెనింగ్స్ ఏర్పాటు చేశారు. వాహనదారులు సాయం కోసం 1033 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించవచ్చు. మొత్తం మార్గంలో 10 ప్రధాన వంతెనలు, 295 కల్వర్టులు, 98 అండర్ పాసులు నిర్మిస్తున్నారు. ఏఐ సాంకేతికతతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రతినిత్యం నిఘా ఉంచుతారు.ఈ గ్రీన్ ఫీల్డ్ రహదారి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఖమ్మం జిల్లా ఆర్థికంగా అభివృద్ధి చెందనుంది. ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు వద్ద ఈ హైవేకు ఎగ్జిట్ ఇచ్చారు. దీనివల్ల స్థానిక రైతులకు, వ్యాపారులకు తమ ఉత్పత్తులను వేగంగా మార్కెట్లకు తరలించే ఛాన్సుంది. హైవే పొడవునా గిడ్డంగులు, లాజిస్టిక్ హబ్‌లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు కావడానికి అవకాశం ఉంది. ఇప్పటికే 116 కిలోమీటర్ల మేర పనులు పూర్తి కాగా.. మిగిలిన 10-20 శాతం ఫినిషింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.సోలార్ వెలుగులతో, హైటెక్ హంగులతో సిద్ధమవుతున్న ఈ కారిడార్ ఆంధ్ర-తెలంగాణ మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడమే కాకుండా.. సామాన్య వాహనదారులకు, ప్రయాణికులకు సుఖవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు రెడీ అవుతోంది.

# 'వండి పెట్టలేం.. ప్రత్యామ్నాయం చూసుకోండి..' హైదరాబాద్ హాస్టళ్లలో వంట గ్యాస్ కష్టాలు




హైదరాబాద్: ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం, పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా చమురు సరఫరా నిలిచిపోయింది. సప్లయ్ చైన్ తెగిపోవటంతో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడింది. దీంతో హైదరాబాద్ ఐటీ కారిడార్ హాస్టళ్లలో గ్యాస్ కష్టాలు మొదలయ్యాయి. ఐటీ కారిడార్ హాస్టల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు చపాతీ, పూరీ, టీ, కాఫీ వంటి వంటకాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నారు. బెంగళూరు, ముంబైల తరహాలోనే హైదరాబాద్‌లోని హోటళ్లు కూడా మెనూను కుదిస్తూ నిర్ణయం తీసుకున్నాయి.పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు హైదరాబాద్ నగరంలోని ఐటీ నిపుణులు, విద్యార్థుల కడుపు కొడుతున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం కారణంగా ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో గచ్చిబౌలి ఐటీ కారిడార్ కేంద్రంగా పనిచేస్తున్న 'ఐటీ కారిడార్ హాస్టల్ అసోసియేషన్' కీలక నిర్ణయం తీసుకుంది. గ్యాస్ వాడకాన్ని తగ్గించేందుకు మెనూలో భారీ మార్పులు చేస్తూ హాస్టల్ యజమానులకు అత్యవసర మార్గదర్శకాలను విడుదల చేసింది. సిలిండర్ల కొరత తీరేవరకు పొదుపుగా వంట చేయాలని అసోసియేషన్ సూచించింది.అందులో భాగంగా ఎక్కువ సమయం, అధిక ఆయిల్ వినియోగించే చపాతీ, పూరీ, దోశ వంటి టిఫిన్లను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించింది. ఉదయం, సాయంత్రం అందించే టీ, కాఫీలను కూడా ప్రస్తుతానికి సర్వ్ చేయటం కుదరదన్నారు. కేవలం అన్నం, పప్పు వంటి భోజనం మాత్రమే అందుబాటులో ఉంటుందని.. గ్యాస్ కొరత తీవ్రతను బట్టి కొన్ని రకాల కూరలు, స్పెషల్ ఐటమ్స్‌ను కూడా బంద్ చేయనున్నట్లు వెల్లడించారు. హాస్టళ్లలో విద్యార్థులు, ఉద్యోగులు సొంతంగా వంట చేసుకోవడానికి వీల్లేదని, అటువంటి సదుపాయాలను తాత్కాలికంగా ఆపేస్తున్నట్లు ప్రకటించారు.గ్యాస్ కొరతను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ వంట పద్ధతులను ఇండక్షన్ లేదా ఇతర మార్గాలను అనుసరించాలని అసోసియేషన్ హాస్టల్ యజమానులను కోరింది. ప్రస్తుత పరిస్థితిని గమనించి హాస్టళ్లలో ఉంటున్న వారు సహకరించాలని విజ్ఞప్తి చేసింది. ఈ నిర్ణయంపై హాస్టళ్లలో ఉండే వేలాది మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగిన మెస్ ఛార్జీలతో ఇబ్బంది పడుతుంటే.. ఇప్పుడు కనీసం నచ్చిన ఆహారం కూడా దొరకడం లేదని ఆవేదన చెందుతున్నారు.కాగా, గ్యాస్ సరఫరా సాధారణ స్థితికి వచ్చే వరకు ఈ ఇబ్బందులు తప్పేలా కనిపించటం లేదు. మెట్రో నగరాలైన బెంగళూరు, ముంబైలలో ఇప్పటికే హోటళ్లను మూసేశారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడటంతో వండిపెట్టలేని పరిస్థితి ఏర్పడుతోంది. హైదరాబాద్ నగరంలోనూ చాలా హోటళ్లు మెనూ తగ్గించాయి. పూరీ, వడ, దోశ వంటి వంటకాలను నిలిపివేశారు. తక్కువ గ్యాస్ వినియోగం అయ్యే ఆహారపదార్థాలు మాత్రమే అందుబాటులో ఉంచుతున్నారు.

# తిరుమల శ్రీవారి బంగారం, వెండి డాలర్లు ఆన్‌లైన్‌లోనూ విక్రయం.. టీటీడీ కీలక నిర్ణయం




అమరావతి : తిరుమల శ్రీవారి భక్తులు పవిత్రంగా భావించే బంగారం, వెండి డాలర్లకు సంబంధించి టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో డాలర్లను ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ మేరకు టీటీడీ కసరత్తు చేస్తోంది. ఇటీవల ఫైనాన్స్ కమిటీ ఈ ప్రతిపాదనలు చేయగా.. టీటీడీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అలాగే వెండి డాలర్లకు బంగారం పూత వేసి ఆ డాలర్లను కూడా అందుబాటులోకి తీసుకురానున్నారు.తిరుమల వచ్చే భక్తులు దర్శనం తర్వాత శ్రీవారి బంగారం, వెండి డాలర్లు కొనుగోలు చేస్తుంటారు. స్వామివారి డాలర్లు కొనుగోలు చేయడం మంచిదని భావిస్తారు.. ఈ డాలర్లు తిరుమలలో మాత్రమే భక్తులకు అందుబాటులో ఉన్నాయి. తాజాగా టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.. శ్రీవారి బంగారు, వెండి డాలర్లను దేశవ్యాప్తంగా ఉన్న భక్తులందరికి ఆన్‌లైన్‌లో అందించేందుకు సిద్ధమవుతోంది. ఇటీవల టీటీడీ ఆదాయం పెంపు కోసం ఓ ఫైనాన్స్ కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆ కమిటీ తిరుమల శ్రీవారి డాలర్ల విక్రయాలను మరింత పెంచాలని సిఫార్సు చేసింది.తిరుమలలోని కౌంటర్‌లో ప్రస్తుతం డాలర్లు విక్రయిస్తుండగా.. ఇకపై బంగారు, వెండి పెండెంట్లు, డాలర్లతోపాటు అదనంగా బంగారు, వెండి నాణేలను ఆన్‌లైన్‌లో కూడా విక్రయించాలని నిర్ణయించారు. భక్తులు ఆన్‌లైన్‌లో ఈ డాలర్లు కొనుగోలు చేసిన తర్వాత పోస్టల్ ద్వారా పంపించాలని ప్లాన్ చేస్తున్నారట. ఈ డాలర్లకు సంబంధించి భద్రతకు ప్రాధాన్యమిస్తూ ట్రాన్సిట్ ఇన్సూరెన్స్ కల్పించాలని భావిస్తున్నారట. ఈ డాలర్లను కూడా మరింత ఆకర్షణీయంగా ఉండే డిజైన్లలో తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారట. కొంతకాలంగా బంగారం ధరలు భారీగా పెరగడంతో సామాన్యులు కొనలేని పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో వెండి డాలర్లకు బంగారం పూతపూసి కూడా విక్రయించాలని ఫైనాన్స్ కమిటీ ప్రతిపాదించింది. టీటీడీ పాలకమండలి కమిటీ సూచనలకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో.. త్వరలోనే ఆన్‌లైన్‌లో తిరుమల శ్రీవారి బంగారు, వెండి డాలర్లు భక్తులకు అందుబాటులోకి వస్తాయంటున్నారు.తిరుమల శ్రీవారి హుండీలలో కానుకల లెక్కింపునకు సంబంధించి టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. హుండీల లెక్కింపు, విభజన ప్రక్రియ కోసం అబ్రిపోస్ సంస్థ అందిస్తున్న సేవలను మరో ఏడాది పాటూ కొనసాగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ హైకోర్టు హుండీల లెక్కింపునకు సంబంధించి కొన్ని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు టీటీడీ కంప్యూటరీకరణ, డిజిటలైజేషన్, ఏఐ ఆధారిత వ్యవస్థలను అమలు చేయడానికి సిద్ధమవుతోంది. ఈ కొత్త విధానాన్ని దశలవారీగా అమలు చేయాల్సి ఉన్నందున.. ప్రస్తుతం కొనసాగుతున్న విధానాన్ని వెంటనే ఆపేయడం సాధ్యం కాదని టీటీడీ అధికారులు అంటున్నారు. అందుకే ఈ ఏడాది ఏప్రిల్ నుంచి మరో ఏడాది, సంస్కరణలు అమల్లోకి వచ్చేంతవరకు హుండీల లెక్కింపునకు సంబంధించి అబ్రిపోస్ సంస్థ సేవల్ని కొనసాగించనున్నారు.మరోవైపు టీటీడీ తిరుమల శ్రీవారి స్లాటెడ్ సర్వ దర్శనం టోకెన్లు, రూ.300 ప్రత్యేక దర్శనాలకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. ౹ూణ, రూ.300 టికెట్లు కలిగిన భక్తులను వారికి కేటాయించిన స్లాట్ ప్రకారం దర్శనానికి రావాలని.. వారికి కేటాయించిన నిర్దేశిత సమయంలోనే దర్శనానికి అనుమతిస్తామని టీటీడీ తెలిపింది. ఈ కొత్త నిబంధనను ఈ నెల 16 నుంచి టీటీడీ కఠినంగా అమలు చేస్తోందనిజ. భక్తులు వారికి కేటాయించిన సమయాని కంటే ముందుగానే వచ్చి ఇబ్బంది పడొద్దని సూచించింది. మిగిలిన భక్తులను ఇబ్బంది పెట్టవద్దని కోరింది. భక్తుల కోసమే టీటీడీ ఈ నిర్ణయం తీసుకుందని.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులు వారికి కేటాయించిన సమయానికే దర్శనం క్యూలైన్ల దగ్గరకు చేరుకోవాలని టీటీడీ ప్రకటనలో కోరింది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# India's royal: Distorted past, erased legacy

This persistent typecasting of erstwhile princely states not only disregards their diverse contributions to the nation, but also reveals the broader danger of allowing pop culture, politics, and prejudice to hijack historical truthSocial historian Philip Jordan sagely notes, "History is an aggregate of half-truths, semi-truths, fables, myths, rumours, prejudices, personal narratives, gossip and official prevarications". This truism insists that the wider understanding of history is always subject to cherry-picking by those with the "monopoly of the narrative" to frame a certain narrative that they prefer.

Anyone (or any side) can be made to look like a saint or sinner, depending on who gets to define "history". In a 5000-year-old civilisation given to many dark corridors of ravages and societal wounds, it is only natural that certain perceptions (not necessarily truths) have evolved.These perceptions can be further preyed upon to stitch stereotypes — therefore care and sensitivity to avoid demonising any individual, community, or set of "types" is imperative. The Indian Constitution further articulated provisions that insisted on the equality of all without any form of discrimination.Therefore, Article 14 on Equality of Law, Article 15 on Prohibition of Discrimination, Article 16 on Equality of Opportunity in Public Employment, Article 17 on Abolition of Untouchability, Article 18 on Abolition of Titles etc., all put the citizenry on equal footing with no allowance for any further disparagement of any.Sadly, from unhinged politicians, toxic clergy (from all religions), amoral media hawks, regional/ethnic supremacists, to even the entertainment honchos in the Film Industry, all partake in the stereotyping route to fructify their selfish objectives, without considering their impact on the larger society.This insensitivity perpetuates dangerous and unfair stereotypes. The entertainment industry is rife with the image of fierce gun-wielding Thakurs, money-lending Mahajans, comical Sardars, heavily accented Gorkha watchmen et al. That these stereotypes denote real-time people from societal/ethnic/religious groupings who may or may not subscribe to such occupations or characterisation, is regrettably ignored.Democracy is a double-edged sword that cuts both ways — at one end, it asserts the equalising push of constitutionality, and at the other end, it puts those in the "minority" (any stereotyped grouping) at the risk of ridicule, especially if such a group does not have the adequate numbers to fight back. For such a "minority" group, even the new-found "cancel-culture" is meaningless and inefficacious. Such an aggrieved group finds itself struggling to nuance a narrative that is so one-sidedly simplistic, and detrimental to its perceptions. One such group given to lazy generalisation, mockery, and derision, is the erstwhile "Royals", representing the 565 odd Princely States (pre-independence) or their minor feudatories. The common perception about them still veers around being trapped in the past and living debauched and decadent lives.Supposedly handlebar-moustached men of the group still drive around in open jeeps with the demure ladies with their heads covered in French Chiffon sarees and Basra pearls tinkering around, demurely! This wholly inadequate and reductive image harks back to the times of Life magazine published in 1947 which noted the Maharajas to have "11 titles, three uniforms, 5.8 wives, 12.6 children, five palaces, 9.2 elephants, and not less than 3.4 Rolls Royce cars"!While the essential reality has evolved to far more egalitarian moorings, the stereotypes persist. That there is a new breed of overentitled and affluent 'Maharajas' (from the world of politics, industry captains and even entertainment czars) — yet the surname of most villains in films is still suffixed with "Singh"!In a shocking portrayal of stereotyping a community, the 1992 film Jo Jeeta Wohi Sikandar featured two colleges representing contrasting social classes, values, and conduct: Rajput College and Model College.

# Recognising Climate Refugees on World Refugee Day

India is already seeing millions displaced by floods, droughts, cyclones, and desertification. Yet, these climate refugees remain legally unrecognised and politically ignored. It's time the nation confronts this growing humanitarian crisisAs the global community marks World Refugee Day on June 20, it is appropriate to contemplate the challenges endured by millions forced to leave their homes due to conflict, violence, or persecution. Nevertheless, there exists another urgent crisis that often remains unnoticed — the increasing number of people displaced not by war, but by the harsh realities of climate change. These individuals, known as climate refugees, remain outside the purview of international refugee law; however, their numbers are escalating at an alarming rate. For a nation like India, which is acutely vulnerable to climate-induced disasters, acknowledging and addressing this issue is both a moral obligation and a crucial aspect of policy formulation.Climate refugees are those compelled to migrate due to environmental changes, such as rising sea levels, severe flooding, prolonged droughts, cyclones, and desertification. However, within the current international legal framework, particularly the 1951 UN Refugee Convention, these individuals are not officially recognised as refugees. The Convention primarily addresses those fleeing persecution based on race, religion, nationality, political beliefs, or membership in a particular social group. Consequently, those displaced by climate events find themselves in a legally uncertain position. Since the majority of them migrate internally rather than crossing international borders, they do not qualify for traditional refugee protection, complicating efforts to support them.Globally, the extent of displacement caused by climate change is already staggering. According to the Internal Displacement Monitoring Centre, approximately 14 million people in India were displaced due to extreme weather events in 2020 alone. Between 2015 and 2024, over 32 million individuals in India were compelled to move due to disasters, making the country one of the top three nations most affected by climate-induced displacement, alongside China and the Philippines. The World Bank estimates that by 2050, up to 143 million people in Sub-Saharan Africa, South Asia, and Latin America could become internal climate migrants, with India projected to represent a significant portion of this figure due to its large and climate-sensitive population.A notable case that gained global attention involved Ioane Teitiota from Kiribati, a Pacific island nation facing the threat of rising sea levels. Teitiota sought asylum in New Zealand, claiming that environmental degradation endangered his life. Although his initial application was denied, the UN Human Rights Committee subsequently ruled that Governments should refrain from returning individuals to nations where climate change poses a risk to their right to life. While this ruling lacks legal enforceability, it has set an important precedent and underscored the urgent need for a broader interpretation of refugee protections relating to climate change.India's vulnerability to climate change is intricately linked to its geography, socio-economic conditions, and reliance on industries vulnerable to climate impacts, such as agriculture, fisheries, and forestry. Areas like Odisha and West Bengal are addressing the threats posed by rising sea levels and saltwater intrusion, complicating agricultural and fishing activities. In the Himalayan region and Northeast, unpredictable rainfall, glacial melting, and frequent flash floods are compelling people to leave their residences in search of safer livelihoods.Ongoing droughts in Maharashtra and Gujarat are driving rural families toward urban areas, where they often end up in overcrowded slums lacking access to essential services. Annual floods in Bihar, Uttarakhand, and Assam displace thousands and cause significant damage to homes and infrastructure. Likewise, in coastal regions like Kerala and Tamil Nadu, displacements resulting from cyclones are becoming increasingly common. In Rajasthan and certain regions of Madhya Pradesh, advancing desertification is rendering extensive areas increasingly uninhabitable.Despite these realities, India does not yet have a specific legal or policy framework to tackle displacement triggered by climate change. Although the 2008 National Action Plan on Climate Change presents strategies for sustainable development, it does not directly address



the issue of human mobility. The National Disaster Management Authority (NDMA) includes displacement as part of its disaster response strategies; however, there is a deficiency in actionable plans, financial support, and sustainable rehabilitation methods. In 2022, a private member's bill — the Climate Migrants (Protection and Rehabilitation) Bill was introduced in Parliament. This bill sought to create a framework for the identification, protection, and rehabilitation of those impacted by climate change, but unfortunately failed to gain traction and lapsed without further debate.The lack of legislative progress highlights the minimal political focus on this critical issue. India needs to act promptly and with determination. Primarily, it is crucial to establish a comprehensive national policy framework that specifically addresses migration caused by climate factors. A well-defined policy would clarify responsibilities, identify populations at risk, and lay the groundwork for institutional support and resettlement. In the absence of legal recognition, climate migrants remain unacknowledged, making them susceptible to exploitation, discrimination, and neglect. Moreover, enhancing local and regional adaptation efforts is vital to mitigate forced migration. Focused investments in climate-resilient infrastructure, sustainable job opportunities, and early warning systems are essential for at-risk communities. By strengthening local resilience, the necessity for migration can be reduced while ensuring that urban and peri-urban areas accommodating climate migrants are adequately equipped with housing, sanitation, healthcare, and strategies for disaster risk reduction.Lastly, India ought to establish a dedicated fund for climate refugees and displaced individuals. Unlike traditional disaster relief funds that focus on immediate responses, this fund should promote long-term rehabilitation, skill development, social integration, and infrastructure improvements in resettlement areas. Collaborations between the public and private sectors, international technical support, and contributions from global climate funds could greatly assist in realising this initiative. The global community has started to acknowledge the urgent threat posed by climate-driven migration; however, the responses undertaken remain fragmented and insufficient.Reports from the Intergovernmental Panel on Climate Change (IPCC) have consistently emphasised South Asia as one of the regions most vulnerable to climate change. The repercussions for India will encompass not just environmental concerns, but also economic, social, and political challenges, as climate-induced displacement could strain urban infrastructure, exacerbate inequality, and heighten tensions in already fragile areas.World Refugee Day, with this year's theme of "Solidarity with Refugees," serves as an important reminder of our collective responsibility to help those who have been forced to leave their homes, communities, and sources of livelihood. Although the historical emphasis has been on individuals fleeing from conflict and persecution, it is crucial that we now expand our compassion and recognition to include those displaced by climate change. Climate refugees are not merely victims; they are resilient individuals facing the consequences of a crisis they did not create. As the impacts of climate change intensify, India must take the initiative. It is essential to widen the national dialogue on displacement to specifically acknowledge climate refugees and ensure that our policies, legal frameworks, and institutions adapt to address this emerging humanitarian issue. By taking these steps, India can turn solidarity into meaningful action, demonstrating leadership in response to one of the most urgent global challenges of our time. Protecting the rights and dignity of individuals affected by climate change is not only a moral obligation but also a reflection of our shared humanity.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# Pathetic: Why United States Looking Down At India?




For a long time, now, there have been several strategic and financial relationships between India and the United States, but we have taken an interesting time in the recent past.Recent remarks from the White House have once again triggered debate about how the United States views its relationship with India. During a press briefing, White House Press Secretary Karoline Leavitt said that Washing ton had “temporarily permitted” India to accept shipments of Russian oil that were already at sea.The explanation was that the decision was made to ensure stable energy supplies during rising tensions linked to the conflict involving Iran. While the statement was meant to clarify a short term policy adjustment, the language used has raised eyebrows in India. Describing the decision as the United States allowing India to accept oil creates the impression that New Delhi requires Washington’s approval to manage its own energy security.For a sovereign nation and a major global economy, such wording can easily be interpreted as patronizing. India has consistently maintained that its energy purchases are guided by national interest and market conditions.Oil imports from Russia increased after Western sanctions reshaped global supply chains, helping India secure affordable energy for its vast population and industries. The deeper issue is about respect between strategic partners. India and the United States often describe their relationship as one of equals, built on shared democratic values and growing economic cooperation.

## What’s Up? Reliance Building First Oil Refinery in the USA!

The United States of America is going to witness their first oil refinery unit, and this is going to be established by other than Indian based Reliance Industries and here’s a look into the same.U.S. President Donald Trump has announced plans for a massive new oil refinery in the United States with backing from India’s energy giant Reliance Industries. The project, which Trump described as a “historic” investment, would mark the first new major oil refinery built in the U.S. in nearly 50 years.According to the announcement, the refinery will be constructed at the Port of Brownsville in Brownsville, located in the state of Texas near the U.S. Mexico border. The facility is expected to be developed by a company called America First Refining with significant investment support from Reliance Industries.Trump said the refinery project could be worth up to 300 billion dollars and described it as one of the largest energy investments in U.S. history. The plant is expected to process American light shale crude and could handle around 168000 barrels of oil per day once operational.Officials claim the project could help strengthen domestic energy production, reduce the U.S. trade deficit and create thousands of jobs in South Texas. The refinery is also expected to produce billions of gallons of refined fuels for both domestic use and exports.However, some industry analysts remain cautious about the plan. They note that the Gulf Coast already has significant refining capacity and question whether a new facility is economically necessary. If completed, the refinery would represent a major step in U.S. energy infrastructure and a significant collaboration between American energy companies and Reliance Industries.

# FBI Announced $1M Against Indian: What’s Happening?




The leading investigation agency in the United States, the FBI has announced a massive $1 million bounty to nab an Indian origin, culprit, and here is looking into the story.The Federal Bureau of Investigation has increased the reward to USD 1 million for information leading to the arrest of an Indian national accused of murdering his wife in the United States.The fugitive, Bhadreshkumar Chetanbhai Patel, is currently on the FBI’s Ten Most Wanted Fugitives list and has been on the run for nearly a decade.Patel, originally from Gujarat, is accused of killing his wife Palak Patel on April 12, 2015, while the couple were working together at a doughnut shop in Hanover, Maryland. According to investigators, he allegedly attacked her with a blunt object, causing fatal injuries. Shortly after the incident, Patel fled the scene and disappeared.Authorities believe he travelled to Newark, New Jersey, soon after the murder and may have fled the United States. Since then, his whereabouts have remained unknown, prompting the FBI to intensify efforts to locate him. The agency had earlier offered a reward of USD 250,000, but has now raised it significantly to encourage new leads that could result in his capture.Patel faces multiple serious charges, including first degree murder, second degree murder, assault, and unlawful flight to avoid prosecution. Officials describe him as armed and extremely dangerous and have urged the public to immediately report any information about his location.

# Trump’e New Save America Act: What Does It Mean?

United States, president, Donald Trump has been taking several reformative measures with regard to the implementation of his own administration in the country. And now he has come up with a completely new discourse and let us have a look into the same.President Donald Trump has proposed a new election and social policy framework called the Save America Act, outlining several measures that he says are aimed at protecting election integrity and addressing cultural issues in the United States.In a statement shared with supporters, Trump called for stricter voting rules across the country. Under the proposal, all voters would be required to present a valid voter identification before casting their ballots.The plan also states that voters must provide proof of United States citizenship in order to participate in federal elections. Trump argues that these steps would help prevent illegal voting and strengthen confidence in the electoral process.Another key provision of the proposal focuses on mail voting. The plan calls for eliminating most mail in ballots, allowing them only under limited circumstances such as illness, disability, military service, or when a voter is traveling.According to Trump, restricting mail ballots would reduce the risk of fraud and ensure that elections remain secure. The proposal



also includes policies beyond elections. It calls for banning transgender athletes who are biologically male from participating in women’s sports competitions. Additionally, the framework seeks to prohibit gender transition surgeries for minors.The Save America Act has already sparked strong debate in political circles, with supporters praising the measures as necessary reforms and critics arguing that several provisions could face legal and constitutional challenges if formally introduced in Congress.


# Be Prepared For LPG Shortage: What Can You Do At Home?



It is known that all of India has been struggling with the shortage of commercial gas supply over the last couple of days. In this context, several hotels across Mumbai, Bengaluru, and Hyderabad have about possible shut down due to the reduction in LPG supply.However, the government has made it very clear that the stocks for the LPG gas supply is adequate, and there is no reason for households to be scared of this situation.But nevertheless, the common public should be better informed about the latest series of development, and they must also be planning the alternative options in case things do not go as planned.The best possible option to replace the existing LPG gas supply system is with electric stove and cookery opportunities. It is safe to acquire an electric stove and electric rice cooker in order to be prepared for the bad situation.The government had also been encouraging electric usage for a while now, and there is no better scenario to start moving towards the same, then the current one. Electric rice cooker are always a part of the Indian cooking system for the last five or six years, and this can be increasingly implemented now.It is better for the Indian public to be more aware of the situation and start using electric appliances in order to reduce the dependency on LPG cylinder. This will help them with the relevant situations in the future as well.The government is fully committed to providing residences with adequate supply of gas, and that is for certain. But at the same time, it is better if the public is also prepared for the upcoming scenario.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM







# భారత్ ప్రపంచకప్ గెలిచినా.. టోర్నీ అత్యుత్తమ జట్టు అదే: ఇంగ్లండ్ మాజీ క్రికెటర్



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భారత్ విజేతగా నిలిచినా.. టోర్నీ అత్యుత్తమ జట్టు కాదని ఇంగ్లండ్ మాజీ పేసర్ స్టీవ్ హార్మిసన్ అన్నాడు. సెమీస్‌లో ఓడిన సౌతాఫ్రికానే అత్యుత్తమ జట్టు అని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం అతని వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి.సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి జట్టుగా భారత్ చరిత్ర సృష్టించింది. ఇది భారత్‌కి వరుసగా రెండో టీ20 ప్రపంచకప్ కాగా.. ఓవరాల్‌గా మూడో టీ20 ప్రపంచకప్ టైటిల్. సెమీఫైనల్లో ఇంగ్లండ్‌ను ఓడించిన భారత్.. ఫైనల్లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో చిత్తు చేసి విశ్వ విజేతగా నిలిచింది. అయితే ఈ టోర్నీ సూపర్-8 దశలో సౌతాఫ్రికా చేతిలో టీమిండియా 76 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఓటమెరుగని జట్టుగా సెమీస్ చేరిన సౌతాఫ్రికా.. న్యూజిలాండ్‌లో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది.తాజాగా ఓ ఇంటర్వ్యూలో భారత జట్టు ప్రదర్శనను విశ్లేషించిన హార్మిసన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. 'అభిషేక్ శర్మ-సంజూ శాంసన్ భాగస్వామ్యం ఫైనల్లో భారత్‌ను గెలిపించింది. బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై జస్‌ప్రీత్ బుమ్రా అసాధారణ బౌలింగ్ ప్రదర్శన ఇరు జట్ల మధ్య తేడాను చూపించింది.ఈ టోర్నీలో భారత్ కీలక క్షణాలను ఒడిసిపట్టుకుంది. లీగ్ దశలో మెరుగైన ప్రదర్శన చేయకపోయినా.. కీలక మ్యాచ్‌ల్లో సత్తా చాటింది. వెస్టిండీస్‌తో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లోనూ తడబడినా విజయం సాధించింది. ముఖ్యంగా సంజూ శాంసన్ అసాధారణ ప్రదర్శనతో భారత్ విజేతగా నిలిచింది.న్యూజిలాండ్ బ్యాటర్ ఫిన్ అలెన్ అద్భుతంగా ఆడిన ఒక మ్యాచ్ మినహా.. ఈ టోర్నీ మొత్తంలో సౌతాఫ్రికానే అత్యంత నిలకడగా రాణించింది. కానీ కీలకమైన సమయంలో చేతులెత్తేసి టోర్నీ నుంచి తప్పుకుంది. మరోవైపు తీవ్ర ఒత్తిడిని తట్టుకొని రాణించడంలో భారత్ ఇతర జట్ల కన్నా మెరుగ్గా నిలిచింది. వైట్‌బాల్ క్రికెట్‌లో భారత్ ఆధిపత్యాన్ని చెలాయిస్తోంది. సొంతగడ్డపై మ్యాచ్‌లు జరిగేంత కాలం భారత్‌కు తిరుగులేదు. అత్యుత్తమ జట్టు, నైపుణ్యం కలిగిన ఆటగాళ్లు ఉండటంతో పాటు స్వదేశంలో ఆడే అవకాశం వారికి అడ్వాంటేజ్‌గా మారింది. బీసీసీఐ.. ఐసీసీ కన్నా పవర్‌ఫుల్ కనుక.. భారత్‌కు వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడలేరు.'అని హార్మిసన్ చెప్పుకొచ్చాడు.వరుసగా రెండు టీ20 ప్రపంచకప్‌లతో పాటు 2025 ఛాంపియన్స్ ట్రోఫీని భారత్ గెలిచుకుంది. వన్డే ప్రపంచకప్ 2023లోనూ వరుసగా 10 మ్యాచ్‌లు గెలిచి ఫైనల్ చేరినా.. ఆసీస్ చేతిలో ఓడి కప్పును చేజార్చుకుంది. 2023 నుంచి జరిగిన ఐసీసీ వైట్‌బాల్ టోర్నీల్లో భారత్ 33 మ్యాచ్‌ల్లో రెండింటిని మాత్రమే ఓడిపోయింది.

# బుమ్రా నా దగ్గరే బౌలింగ్ నేర్చుకున్నాడు: పాక్ బౌలర్

భారత స్టార్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్ అంటే క్రికెట్ అభిమానులు ఎంతగానో ఇష్టపడతారు. బుమ్రా తన యార్కర్లు, స్లో బంతులతో బ్యాటర్లకు ముచ్చెమటలు పట్టిస్తాడు. స్లోయర్ డెలివరీలతో ప్రపంచంలోని మేటి బ్యాటర్లను కూడా ఇబ్బంది పెట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అయితే జస్ప్రీత్ బుమ్రా ఈ విద్యను తన దగ్గరే నేర్చుకున్నాడని పాకిస్థాన్ సంతతికి చెందిన యూఏఈ ఫాస్ట్ బౌలర్ జహూర్ ఖాన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు.నెట్టింట వైరల్ అవుతున్న ఓ వీడియోలో జహూర్ ఖాన్ మాట్లాడుతూ.. 2019 ఐపీఎల్ సమయంలో తాను ముంబై ఇండియన్స్‌కు నెట్ బౌలర్‌గా ఉన్నానని గుర్తు చేసుకున్నాడు. ఆ సమయంలోనే జస్ప్రీత్ బుమ్రా తన దగ్గర స్లోయర్ డెలివరీలు వేయడం నేర్చుకున్నాడని చెప్పుకొచ్చాడు. బుమ్రా అంతకు ముందు కూడా స్లోయర్ బంతులు వేసేవాడని.. కానీ ఆ యాక్షన్ సాదాసీదాగా ఉండేదని పేర్కొన్నాడు. అబుదాబీలో జరిగిన ఓ మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్, నాథన్ కౌల్టర్-నైల్ భారీగా పరుగులు సమర్పించుకున్నారని.. అప్పుడు ముంబై ఇండియన్స్ తనను పిలిపించుకున్నారని జహూర్ ఖాన్ వెల్లడించాడు.నెట్స్ ప్రాక్టీస్ లో బుమ్రా తన వద్దకు వచ్చి స్లోయర్ బాల్స్ రహస్యం అడిగాడని జహూర్ ఖాన్ వివరించాడు. బౌలింగ్ యాక్షన్ మార్చకుండానే స్లోయర్ బాల్స్ ఎలా వేయాలో తాను బుమ్రాకు చూపించానని జహూర్ ఖాన్ చెప్పుకొచ్చాడు. తాను వేసిన స్లోయర్ డెలివరీలను చూసి అప్పటి ముంబై బౌలింగ్ కోచ్ షేన్ బాండ్, హెడ్ కోచ్ మహేల జయవర్దనే ఆశ్చర్యపోయారని.. అది క్రికెట్లో సరికొత్త టెక్నిక్ అంటూ వారు మెచ్చుకున్నారని జహూర్ ఖాన్ పేర్కొన్నాడు.

# నాగబంధం.. అందాల బొమ్మలు ఇలా..



అభిషేక్ నామ దర్శకత్వంలో విరాట్ కర్ణ హీరోగా రూపొందుతున్న మైథాలజీ ఫాంటసీ చిత్రం 'నాగబంధం' మొదటి నుంచి కూడా ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారుతోంది. నిర్మాత నుంచి దర్శకుడిగా మారిన అభిషేక్ ప్రస్తుత జనరేషన్ కు ఇష్టమయ్యే డిఫరెంట్ అడ్వెంచర్ సినిమాను భారీగానే ప్లాన్ చేస్తున్నారు. కొన్ని గ్రాఫిక్స్ సీన్స్ కోసమే కోట్లల్లో ఖర్చు చేస్తున్నారు. ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇక సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడడంతో ప్రమోషన్స్ లో స్పీడ్ పెంచారు. ఇప్పుడు మ్యూజికల్ ప్రమోషన్లతో సందడి చేస్తున్నారు. ఈ సినిమాలోని మొదటి పాట 'నమో రే' ప్రోమోను రేపు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. పూర్తి స్థాయి సాంగ్‌ను మార్చి 15వ తేదీన ఉదయం 11:11 గంటలకు విడుదల చేయబోతున్నారు. పురాతన నిధులు, అతీంద్రియ శక్తుల నేపథ్యంతో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది.లేటెస్ట్ గా విడుదల చేసిన పోస్టర్‌లో నభా నటేష్, ఐశ్వర్య మీనన్ క్లాసికల్ డ్యాన్స్ ముద్రల్లో కనిపిస్తున్నారు. ఒక పురాతన ఆలయం ముందు సంప్రదాయబద్ధమైన దుస్తులు, ఆభరణాలతో ఉన్న వీరిద్దరి లుక్స్ చాలా డిగ్నిఫైడ్‌గా ఉన్నాయి. ఈ పాట ఆధ్యాత్మికతో మెలోడీగా ఉండబోతోందని పోస్టర్ ద్వారా అర్థమవుతోంది. జునైద్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.టీజర్ విడుదలైనప్పటి నుండి ఈ సినిమా విజువల్స్ పట్ల సోషల్ మీడియాలో జోరుగా చర్చ జరుగుతోంది. డైలాగులు లేకుండా కేవలం నేపథ్య సంగీతం, గ్రాఫిక్స్‌తోనే ఒక కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసిన దర్శకుడు, ఇప్పుడు పాటల ద్వారా సినిమాలోని ఎమోషన్‌ను హైలెట్ చేయాలని చూస్తున్నారు. సౌందర్ రాజన్ సినిమాటోగ్రఫీ, అశోక్ కుమార్ ప్రొడక్షన్ డిజైన్ ఈ చిత్రానికి హైలెట్ గా నిలవనున్నాయి.మొదటి చిత్రం 'పెద్దకాపు'తో నటుడిగా మంచి మార్కులు కొట్టేసిన విరాట్ కర్ణ, ఈసారి ఒక యోధుడి పాత్రలో తన సత్తా చాటబోతున్నారు. దైవత్వానికి, విధ్వంసానికి మధ్య సాగే ఈ పోరాటంలో శివుని అంశతో కూడిన కథాంశం ప్రేక్షకులను థ్రిల్ చేయనుంది. కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఇక వేసవి కానుకగా విడుదల కాబోతున్న 'నాగబంధం' సినిమా బాక్సాఫీస్ వద్ద ఎటువంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.

# సుకుమార్‌కు ఇంకా టైమ్ కావాలా?



టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొల్పుతున్న కాంబినేషన్లలో రామ్ చరణ్- సుకుమార్ జోడీ ఒకటి. వీరి కలయికలో గతంలో వచ్చిన రంగస్థలం బ్లాక్‌బస్టర్‌గా నిలిచి బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. ఆ సినిమా తర్వాత ఈ ఇద్దరూ మళ్లీ కలిసి పని చేస్తారని తెలిసినప్పటి నుంచి అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌ను =జ17గా పిలుచుకుంటున్న సంగతి తెలిసిందే.ఇటీవల ఈ సినిమా గురించి పలు వార్తలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి. ముఖ్యంగా డైరెక్టర్ సుకుమార్ ఈ సినిమా స్క్రిప్ట్ ను ఇంకా ఫైనల్ చేయలేదన్న టాక్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కథపై ఆయన మరింత ఎక్కువగా పని చేస్తున్నారని, అందులో భాగంగానే ఒకటికి రెండు కథలను రెడీ చేశారని అంటున్నారు. త్వరలోనే ఆ రెండు కథలను రామ్ చరణ్‌కు వినిపించనున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఈ ప్రాజెక్ట్ ఏ దిశగా వెళ్లబోతుందన్న ఆసక్తి అభిమానుల్లో మరింత పెరిగింది.అసలు ఈ చర్చలకు కారణం ఇటీవల వచ్చిన కొన్ని రూమర్లు. సుకుమార్ టీమ్‌లోని ఒక అసిస్టెంట్ డైరెక్టర్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సినిమా స్క్రిప్ట్ గురించి ఊహాగానాలు మొదలయ్యాయి. దీంతో =జ17 కథ ఏ స్థాయిలో ఉందన్న ప్రశ్నలు కూడా మొదలయ్యాయి. అయితే ఈ విషయాలపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. పుష్ప2 తర్వాత సుకుమార్ తన తర్వాతి సినిమాపై ఫోకస్ చేయడానికి అతనకి ఎక్కువ టైమ్ దొరికిందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ఈ ఏడాదిన్నర టైమ్ కూడా సుకుమార్ కు సరిపోకపోవడం వల్లే ఆర్సీ17 ఫైనల్ స్క్రిప్ట్ ఇంకా రెడీ అవలేదా అనే డిస్కషన్స్ కూడా మొదలయ్యాయి.అయితే ఇప్పుడు చరణ్ ఫ్యాన్స్ కళ్లన్నీ మార్చి 27 పైనే ఉన్నాయి. మార్చి 27న చరణ్ పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా గురించి అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని అందరూ దాని కోసం వెయిట్ చేస్తున్నారు. సాధారణంగా టాలీవుడ్ లో స్టార్ హీరోల బర్త్ డే సందర్భంగా వారి నెక్స్ట్ ప్రాజెక్టులను అనౌన్స్ చేసే సంప్రదాయం ఇండస్ట్రీలో ఉంది. ఈ నేపథ్యంలోనే =జ17పై ఆ రోజున అప్డేట్ వచ్చే అవకాశముంటుందని ఆశ పడుతున్నారు. ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు సాన దర్శకత్వంలో పెద్ది అనే విలేజ్ బ్యాక్ డ్రాప్ స్పోర్ట్స్ డ్రామా చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆ సినిమా పనులతో బిజీగా ఉన్న చరణ్, అది పూర్తైన వెంటనే సుకుమార్ సినిమాను చేయనున్నారు. అయితే =జ17 అనౌన్స్‌మెంట్ గురించి ఇప్పటివరకు ఎలాంటి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాలేదు.

# రెడ్ డ్రెస్ అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్న మీనూ!



టాలీవుడ్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా మీనాక్షి చౌదరి పేరే వినిపిస్తోంది. అందం, అభినయం కలగలిపిన ఈ ముద్దుగుమ్మ వరుస హిట్లతో దూసుకుపోతోంది. కేవలం సినిమాల్లోనే కాకుండా సోషల్ మీడియాలో కూడా అమ్మడు చేసే సందడి అంతా ఇంతా కాదు. తాజాగా రెడ్ కలర్ డ్రెస్సులో మీనాక్షి షేర్ చేసిన ఫొటోలు నెట్టింట సెగలు పుట్టిస్తున్నాయి. ఆ ఎర్రటి డ్రెస్సులో మెరిసిపోతున్న ఆమెను చూసి ఫ్యాన్స్ 'రెడ్ డ్రెస్ అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్న మీనూ' అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. ఆ విశేషాలు చూద్దాం ..మీనాక్షి ప్రయాణం నిజంగా ఒక స్ఫూర్తి అని చెప్పాలి. కేవలం గ్లామర్ ఫీల్డ్‌లోనే కాదు, చదువుకునే రోజుల్లోనే ఆమె స్టేట్ లెవల్ స్విమ్మర్ మరియు బ్యాడ్మింటన్ ప్లేయర్‌గా సత్తా చాటింది. ఆ క్రీడా స్ఫూర్తే ఆమెను అందాల పోటీల వైపు నడిపించింది. 2018లో ఫెమినా మిస్ ఇండియా హర్యానాగా ఎంపికై, ఆ తర్వాత మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ పోటీల్లో ఇండియా తరపున రిప్రజెంట్ చేసి ఫస్ట్ రన్నరప్‌గా నిలిచింది. ఈ విజయాలే ఆమెకు సినిమా ఇండస్ట్రీ వైపు అడుగులు వేయించాయి. చూస్తుంటే ఈ భామ ఆల్ రౌండర్ అనిపించుకుంటోంది కదా!గతేడాది వరకు ఒక లెక్క.. ఇప్పుడు ఒక లెక్క అన్నట్లుగా మీనాక్షి కెరీర్ సాగుతోంది. ఇక 'మట్కా', 'మెకానిక్ రాకీ' వంటి చిత్రాల్లోనూ తనదైన నటనతో ఆకట్టుకుంది. 2024లో సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన 'గుంటూరు కారం'లో మెరిసిన ఈ బ్యూటీ, ఆ తర్వాత 'లక్కీ భాస్కర్'తో కెరీర్‌లోనే భారీ బ్లాక్ బస్టర్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఇక 2025 సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' ఈ ఏడాది సంక్రాంతికి అనగనగ ఒక రాజు సినిమాతో ఆమె హిట్ ట్రాక్ కంటిన్యూ చేస్తోంది. అందుకే ఇప్పుడు మేకర్స్ అందరూ మీనాక్షిని తమ సినిమాల్లో ఉండేలా చూసుకుంటున్నారు.సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా తన ఫాలోవర్ల కోసం క్రమం తప్పకుండా సోషల్ మీడియాలో అప్‌డేట్స్ ఇస్తూనే ఉంటుంది మీనాక్షి. తాజాగా ఇన్ స్టాగ్రామ్ లో ఆమె పోస్ట్ చేసిన రెడ్ డ్రెస్ ఫొటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఆ డ్రెస్సులో ఆమె కనిపిస్తున్న తీరు, ఆ కాన్ఫిడెన్స్ చూస్తుంటే నిజంగానే మతి పోగొట్టేలా ఉంది. ట్రెడిషనల్ లుక్‌లో అయినా, ఇలాంటి హాట్ మోడ్రన్ లుక్‌లో అయినా మీనాక్షి స్టైల్ చాలా క్లాసీగా ఉంటుంది. అందుకే ఆమె ఫాలోవర్స్ సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది.బ్యూటీ విత్ బ్రెయిన్ అని మీనాక్షిని చూస్తే అర్థమవుతుంది. స్పోర్ట్స్ నుంచి గ్లామర్ వరల్డ్ వరకు దేనిలోనైనా సరే తాను నంబర్ వన్ అని నిరూపించుకుంటోంది. సంక్రాంతి హిట్‌తో ఇండస్ట్రీలో గోల్డెన్ లెగ్‌గా పేరు తెచ్చుకున్న ఈ బ్యూటీ, రాబోయే రోజుల్లో మరిన్ని పెద్ద ప్రాజెక్టులతో మన ముందుకు రాబోతోంది. మీనాక్షి ఇలాగే తన అందం, చందంతో మరిన్ని సక్సెస్ లు అందుకోవాలని కోరుకుందాం!

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM